Phone 3226 303058 SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

Dept. of Inform... Public Relations, Hyd. A...

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 339

విజయవాడ. బుధవారం 13—3—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

పంజాబ్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశం ముగింపు: గవర్నర్ ఉత్తర్వు

రాష్ట్రప్రభుత్వంకోర్కెపై చర్య: ప్రతిష్టంభనకు పరిష్కారమార్గం

18న శాసనసభ సమావేశం కాగల సూచన

చండీఘర్, మార్చి 12 :

పంజాబ్ శాసనసభ ప్రస్తుత సమావేశాలను ముగిస్తూ, (ప్రోరోగ్ చేస్తూ) గవర్నర్ డాక్టర్ డి. సి. పావతే ఉత్తరువు చేశారు. శాసనసభ తిరిగి 18 వ తేదీన సమావేశమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

సభాపతి శ్రీ జోగిందర్‌సింగ్ మాన్ మార్చి 7న శాసనసభను రెండు నెలలపాటు వాయిదా వేశారు.

శాసనసభ సమావేశాలు సమాప్తమైనట్లు ప్రకటించ వలసిందిగా పంజాబ్ ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది.

దీనిపై రాజ్యాంగంలోని 174 అధికరణ క్రింద గవర్నర్ పై చర్యను తీసుకొన్నారు. గతరాత్రి పొద్దుపోయిన తర్వాత వెలువడిన ప్రకటనలో ఈ విధంగా వున్నది "భారత రాజ్యాంగంలోని 174 (2) (ఏ అధికరణ క్రింద నాకు దాఖలు పరచబడిన అధికారాలను ఉపయోగించి పంజాబ్ విధాన సభను ప్రోరోగ్ చేస్తున్నాను. "గవర్నర్ జారీచేసిన ఈ ప్రకటన" 1968 మార్చి 11 వ తేదీతో వున్నది.

18న శాసనసభ సమావేశం

మార్చి 18 సోమవారంనాడు శాసనసభను సమావేశపరచే సూచనలు కన్పిస్తున్నాయి.

గవర్నర్ చర్యపై సభాపతి వ్యాఖ్యానం వెంటనే అభించలేదు.

శ్రీ జోగేంద్రసింగ్ మాన్ సభను వాయిదావేసే సమయంలో ఒక ప్రకటన చేస్తూ తాను సభను నిరవధికంగా వాయిదా వేయడం కాలేదని, అందుచేత ఈ దశలో గవర్నర్ జోక్యం చేసుకోజాలరని అన్నారు.

మామూలుగా అయితే సభ నిరవధికంగా వాయిదాపడినప్పుడు సమావేశాలు సమాప్తమైనట్లు గవర్నర్ ప్రకటిస్తారు. కానిరాజ్యాంగం ప్రకారం ఎప్పటికప్పుడు సభను ప్రోరోగుచేసి, తిరిగి సమావేశపరిచే అధికారాలు గవర్నరుకు వున్నాయి. గవర్నర్ తనప్రకటనపై నిన్న రాత్రి సంతకం చేశారని 11 గంటల ప్రాంతంలో ప్రచురణకు పంపారని తెలిసింది.

సభను ప్రోరోగు చేసే ప్రకటనను సాధారణంగా విధానసభ కార్యదర్శి జారీచేస్తారు. ఈ సారి ప్రధాన కార్యదర్శి జారీచేశారు.

గవర్నర్‌కు తిగిన అధికారాలు వున్నట్లు కేంద్ర న్యాయ శాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12 : సభాపతి రాష్ట్ర శాసనసభ సమావేశాన్ని వాయిదా వేయడం ద్వారా ఉత్పన్నమైన ప్రతిష్టంభనను తొలగించడానికి పంజాబ్‌గవర్నర్‌కు రాజ్యాంగంక్రింద తగిన అధికారాలున్నాయని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ గోవిందమీనన్ నిన్నఇక్కడఁవెల్పారు.

శ్రీ మీనన్ విలేకరులతో మాట్లాడుతూ,నరిస్థితిని అధిగమించడానికి 356 అధికరణను పూర్తిగాగాని,పాక్షికంగానిఉపయోగించవలసిన అవసరం ఈ సమయంలో లేదని చెప్పారు.

రాష్ట్రంలో రాజ్యాంగం సంక్షోభం సంభవించినప్పుడే, ఆ అధికరణ ఉపయోగంలోకి వస్తుందన్నారు.

రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగంలోని 174వ అధికరణక్రింద శాసనసభ సమావేశాలుసమాప్తమైనట్లు ప్రకటించవచ్చునని, సభాపతి వాయిదా వేసిన రెండు నెలల కాలం లోగానే సభను తిరిగి సమావేశపరిచి, 1968—69 బడ్జెట్‌ను మార్చి 31 లోగా ఆమోదించడానికి వీలయిన చర్యను తీసుకోవచ్చునని ఆయన తెలిపారు.

శాసనసభను ప్రోరోగ్ చేసిన తర్వాత ఆర్థిక వ్యవహారాల పరిశీలన కార్యక్రమాన్ని పేర్కొంటూ, రాజ్యాంగంలో 209 అధికరణ క్రింద ఆర్డినెన్సును జారీచేయవచ్చునని, అత్యధిక ప్రాధాన్యగలవిషయాలయిన బడ్జెట్ ప్రతిపాదనలను చర్చించవలసిందిగా సభవారిని కోరుతూ సభకు ఆయన ఒక సందేశాన్ని యివ్వవచ్చుననికూడా శ్రీ మీనన్ వివరించారు.

గవర్నర్ తిరిగి శాసనసభను సమావేశపరచినట్లయితే, ఆయన రాజ్యాంగం క్రింద దఖలు పరచబడిన అధికారాలను ఉపయోగించడమే కాకుండా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా కూడా వ్యవహరించినట్లవుతుందని శ్రీ మీనన్ చెప్పారు.

హోటల్ ప్రొప్రయిటర్ కాల్చివేత

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, మార్చి 12 : ఎగువసీలేరు ప్రాంతంలో నవ్వల్లి అనేచోట కాఫీహోటల్ ప్రొప్రయిటర్ గోపాలనాయర్‌ను, మరొక సర్వర్ పుష్పాంగదనాయర్‌ను ఆ హోటల్‌లో పనిచేసే ఆకసర్వర్ డబుల్‌బారెల్ తుపాకీతో కాల్చి చంపినట్లు ఇక్కడికి వార్త అందింది.

హంతకుడుగా అనుమానింపబడిన కృష్ణ కుట్టి అనే ఆ సర్వర్ తుపాకి రెండు తూటాలతో నవో పరారీలో ఉన్నాడని, పోలీసులు అతని కోసం గాలిస్తున్నారని తెలియవచ్చింది.

ఆడవి దున్నాను కాల్చివేసేందుకు ఒక ఎలెక్ట్రిసిటీ ఇంజనీరు గోపాలనాయర్‌కు ఈ తుపాకిని, నాలుగుతూటాలను ఇచ్చాడని తెలియవచ్చింది.

—:o:—

మాస్కో, మార్చి 12: అమెరికా గనుక తగు విధంగా క్షమాపణలు చెప్పుకొని, హోవీలు కనుక యిచ్చినట్లయితే అమెరికా గూఢచారి నౌక ప్యూబ్లో సిబ్బందిని ఉత్తర కొరియా విడుదల చేయవచ్చునని ఉత్తర కొరియా వార్తాపత్రికనోవోస్ సిన్మాన్ పేర్కొన్నది.

అమ్మకం పన్ను సవరణ బిల్లు చర్చలో ప్రతిష్టంభన

శాసన సభలో ప్రతిపక్షాల చర్య : సభాపతిచే చర్చ 14 కు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను సవరణ బిల్లుపై నేడు రాష్ట్ర శాసనసభలో జరుగుతున్న చర్చ కొనసాగకుండా ప్రతిపక్షాల వారు రెండవ సారి కూడా నిలిపివేయ గలిగారు.

సుమారు గంటన్నర సేపు చర్చ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, పదివేల రూపాయల వరకు మినహాయింపు పరిమితిని ఉపసంహరించుకొనడం రాజ్యాంగంలోని 13,20 అధికరణాలను ఉల్లంఘించినట్లు కాగలదని ప్రతిపక్షాలు చేసిన వాదనను అంగీకరించారు.

(అసలు చట్టంలో 10 వేల రూపాయలకు లోపు సాలీనా వ్యాపారం జరిగే రాటాబెల్లానికి మినహాయింపు ఇవ్వబడింది.)

పన్ను చెల్లించడంలో విఫలమైతే అది శిక్షార్హమైన నేరం కింది ఈ బిల్లు పరిగణించుతున్నదని, ఇది రాజ్యాంగంలోని20వ అధికరణానికి వ్యతిరేకమని ప్రతిపక్షాలు చేసిన వాదనను సభాపతి శ్రీ వి. బి. సుబ్బారెడ్డి అంగీకరించారు.

సవరణ చట్టంలో పై అంశాన్ని ముఖ్యమంత్రి సమర్థిస్తూ ఇది ప్రభుత్వ శాఖ నిర్వహించే వ్యవహారమని, శిక్షార్హమైననేరం ఫలితాలకు దారి తీయదని చెప్పినప్పుడు సభాపతి పై విధంగా అన్నారు.

ముఖ్యమంత్రి రాయితీల దృష్ట్యా ప్రతిపాదించ దలచిన సవరణలను పరిశీలించేందుకు వ్యవధి కావాలని ప్రతిపక్షాల వారు కోరగా, సభాపతి ఈ బిల్లుపై చర్చను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేశారు.

ఇచ్చంపల్లివద్ద గోదావరిపై జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం

ప్రాథమిక దర్యాప్తు పూర్తి: రామపాద్‌సాగర్ ప్రాజెక్టు ఆలోచనలో లేదని శాసనసభలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 12 :

గోదావరినదిపై ఇచ్చంపల్లి వద్ద జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మించే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సర్వే పూర్తి అయిందని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకు సుమారు 15 లక్షల రూపాయల మొత్తం వ్యయమైంది. ప్రాజెక్టు నివేదిక ప్రస్తుతం తయారవుతోందని ఆయన అన్నారు.

శ్రీయుతులువాడపల్లి,కె.లక్ష్మీనరసింహారావుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలోలేదని ముఖ్యమంత్రి అన్నారు. గోదావరిపై మరొక ప్రాజెక్టు నిర్మించవలసివస్తే, అది ఇచ్చంపల్లి వద్దమాత్రమే కట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనుబంధప్రశ్నలకు జవాబిస్తూ, పోచరం వద్ద గోదావరిపై బరాజి నిర్మించాలన్నా ఇచ్చంపల్లివద్ద జల విద్యుత్ ప్రాజెక్టును కట్టాల్సి ఉంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. అయితే ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కొన్ని భూములు మునిగిపోతాయని, ఇది అంతర్ రాష్ట్ర సమస్య అని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, పోచరం వద్ద బరాజి కట్టడం లాభదాయకం కాదని ఇంజనీర్లు సలహా ఇచ్చినందువల్లనే, ఇచ్చంపల్లివద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 40.75 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేయబడిందని, ఇప్పటికి రు. 20.5 కోట్లు ఖర్చుపెట్టడం జరిగిందని శ్రీ సి. హెచ్. నాగయ్య ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం నాలుగవ ప్రణాళికాంతం వరకు పూర్తిఅవుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో పెద్ద ప్రాజెక్టులను ప్రభుత్వ శాఖ వారిద్వారా నిర్మించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా అని శ్రీ పాసుగంటి పిల్లయ్య అడుగగా, అలాంటి ప్రతిపాదన ప్రభుత్వం పద్దలేదని ముఖ్యమంత్రి అన్నారు. సాధారణంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణం కంట్రాక్టర్లకే అప్పగించడం జరుగుతుందని, కొన్ని పనులు ప్రభుత్వశాఖవారు కూడా చేయవచ్చునని ఆయన చెప్పారు.

శ్రీ బి. విజయకుమార్‌రాజు ప్రశ్నకు సమాధానమిస్తూ, గోదావరిబ్యారేజిపై 24 అడుగుల వెడల్పుగల రోడ్డునిర్మించే ప్రతిపాదన ఉన్నదని, ఇందుకు రు 1.3 కోట్లు వ్యయం మవుతుందని, అంచనావేసినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

గోదావరిబ్యారేజి నిర్మాణం మొదలుపెట్టినప్పుడు ఈ రోడ్డు పైనికూడా ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు.

గోదావరిపై నిర్మించే రోడ్డు—రైలు బ్రిడ్జికి దానికి సంబంధంలేదని రెండు పథకాలు వేరువేరుగా తీసుకోవడం జరుగుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు

వచ్చే నవంబరు ప్రారంభంలో నిర్వహణ : ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన

కలకత్తా, మార్చి 12 :

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతర ఎన్నికలు వచ్చే నవంబరు 3 లేదా 10 వ తేదీన జరుగుతవని ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎన్. పి. సేన్‌వర్మ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

బెంగాల్‌లోని వివిధ పార్టీల నాయకులతో శ్రీ వర్మ రెండు గంటలపాటు చర్చలు జరిపిన వెంటనే పై విధంగా ప్రకటించారు.

నవంబరు నెలారంభంలో ఎన్నికల జరపాలన్న ఏకాభిప్రాయాన్ని వివిధపార్టీల నాయకులు తెలిపారని ఆయన చెప్పారు.

వోటర్ల జాబితాలను తిరిగి పరిశీలించవలసిందిగా రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ జె. ఎన్. ముఖర్జీని కోరానని, ఈ కార్యక్రమం పూర్తి కావడానికి ఆరు నెలలు పడుతుందని శ్రీ వర్మ పేర్కొన్నారు.

నవంబరు 3వ జరపాలా లేక 10వ తేదీన జరపాలా అన్న విషయమై తాను త్వరలోనే అది నిర్ణయానికి రాగలనని చెప్పారు.

నేటి చర్చలకు హాజరైన పార్టీల ప్రతినిధులలో కాంగ్రెసు, ఫార్వర్డ్ బ్లాక్, భారతీయ క్రాంతిదళ్, మితవాద కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ, జనసంఘం, భారతీయ దళిత వర్గాల సమితి, వర్కర్స్‌పార్టీ, సోషలిస్టు యూనిటీ సెంటర్, నేషనల్ పార్టీ ఆఫ్ బెంగాల్, జార్ఖండ్ పార్టీ,ముస్లిం లీగ్, ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు), బోల్షెవిక్ పార్టీ, పి. ఎస్. పి. లోక్ సేవక్ సంఘం, ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్, ఎస్. ఎస్. పి., రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ, హిందూ మహాసభ, స్వతంత్ర పార్టీ, ఇండియన్ నేషనల్ డెమొక్రాటిక్ ఫ్రంట్, ఆర్. సి. పి. ఐ. (సయీద్ ఎన్ టాగోర్ (గ్రూపు) లవారు ఉన్నారు.

—:o:—

కాంగోలో భూకంపం

కింపాసా, (కాంగో) మార్చి 12 : తూర్పు కాంగోలోని బురాబు పట్టణానికి [illegible] ప్రాంతంలో భూకంపం సంభవించి 200 [illegible] చనిపోయారు.

వియత్నాం పరిస్థితి సమగ్ర పరిశీలన

అమెరికా విదేశాంగమంత్రి వెల్లడి: కమ్యూనిస్ట్ దాడివల్ల శాంతికృషికి దెబ్బ

వాషింగ్టన్, మార్చి 12 :

వియత్నాంలో పరిస్థితిని మొదటినుంచి చివరిదాకా క్షుణ్ణంగా ప్రభుత్వం సమీక్ష చేస్తున్నదని అమెరికా విదేశాంగ మంత్రి సెనెట్ విదేశీ వ్యవహారాల సంఘానికి చెప్పారు.

వియత్నాంలో అమెరికన్ సైనిక బలాన్ని ఇంకా పెంచాలని కోరుతూ ఇదమిత్థమైన ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం అధ్యక్షుని పరిశీలనలో లేదని కూడా రస్క్ వెల్లడించారు.

మొత్తం పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఇప్పటికి ఇంతకుమించి ఏమీ చెప్పలేనని ఆయన అన్నారు.

వియత్నాంలో అమెరికా విధానాన్ని పునః పరిశీలన చేస్తున్నారా ? జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ అదనంగా 2 లక్షల సైన్యాన్ని వియత్నాంకు పంపాలని అడిగారా ? అని సెనేటర్ ఆల్బర్ట్‌గోరే(డెమొక్రాట్ టెన్నెసీ) ప్రశ్నించారు.

జనరల్ వెస్ట్‌మోర్‌లాండ్ నిన్న అధ్యక్షులు జాన్సన్‌ను కలుసుకున్నారని, కొత్త నిర్ణయాలు ఏమీ చేయలేదని అధ్యక్షుడు జాన్సన్ తనకు చెప్పారని రస్క్ సమాధానమిచ్చారు.

కమ్యూనిస్టులు ఇటీవల ప్రారంభించినటెట్ దండయాత్ర ఫలితంగా యుద్ధంలో శత్రువు ఎత్తులు, వ్యూహం, శాంతిప్రయత్నాలపై దాడిప్రభావం, ఈ మొదలైన అనేక విషయాలు పరిశీలించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

ఈ నెలాఖరునగాని, వచ్చే నెలారంభంలో గాని అమెరికా నుంచి కొన్ని సైనిక దళాలు వియత్నాం వెళ్ళుతాయి. అయితే ఇందువల్ల అక్కడవున్న అమెరికన్ సైన్యం పరిమితి 525 వేలకు మించదని రస్క్ వెల్లడించారు.

"అధ్యక్షుడు కొత్త నిర్ణయాలేమీ చేయలేదు. సమాచారం అంతా తెప్పించుకుని సలహాదార్లతో మాట్లాడి, కాంగ్రెస్‌ద్వారా తీసుకోవలసినచర్య ఏదైనా ఉంటే కాంగ్రెస్ సభ్యులను అప్రోప్రియేషన్ కమిటీలను ఎప్పుడు ఏ పద్ధతిలో సంప్రదించాలో ఆయన చెప్పకోకముందే, అధ్యక్షుల స్థానులను గురించి వియత్నాంలో సైన్యం సంఖ్యబలాన్ని గురించి చేసిన వూహాగానం చేయడం బాగుండదు" అని రస్క్ స్పష్టం చేశారు.

రస్క్ కడచిన రెండేళ్లలో సెనెట్ విదేశీ వ్యవహారాల సంఘం ముందుకువచ్చి సాక్ష్యం ఇవ్వడం ఇదే మొదటిసారి. విషయం అధ్యక్షుని విదేశీ సహాయ కార్యక్రమం అయినప్పటికీ, చర్చ ప్రధానంగా వియత్నాంపైనే సాగింది. ఈ సమావేశం టెల్విజన్‌ద్వారా ప్రసారం కూడా అయింది. వియత్నాం యుద్ధాన్ని విమర్శిస్తున్నవారికి, అధ్యక్షుని ప్రతినిధులకు మధ్య సంఘర్షణదృశ్యం అనడానికి కావలసిన లక్షణాలన్నీ ఈ సమావేశంలో కన్పించాయి.

సెనెటర్ చైన్‌మార్స్ మాట్లాడుతూ, యుద్ధానికి వ్యతిరేకంగా ఈ దేశంలో తిరుగుబాటు తలఎత్తుతున్నది అది, ముందు ముందు విషమిస్తుంది" అని అన్నారు. సెనెటర్ విలియం ఫుల్‌బ్రైట్ జాన్సన్ ప్రభుత్వ విధానాలవల్ల వినాశం తప్ప, మరేమీ లేదని విమర్శించారు."

రస్క్ సమాధానం చెబుతూ, ఇటీవల కమ్యూనిస్ట్ దండయాత్రవల్ల వియత్నాంలో శాంతిప్రయత్నం విచ్ఛిన్నమై పోయిందని అంగీకరించారు.

ఒకవైపు యుద్ధవిధిగా తన యుద్ధప్రయత్నాలను సాగిస్తూ, బాంబింగ్ నిలిచిపోయేట్లు చేయాలని హనోయ్ ప్రయత్నమని అసలు శాంతిచర్చలు జరగాలన్న ఉద్దేశ్యం హనోయ్‌కి లేదని అమెరికా విదేశాంగమంత్రి స్పష్టం చేశారు.

—:o:—

పికింగు. మార్చి 12 :

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన మారిషస్‌ను గుర్తించాలని చైనా నిర్ణయించుకున్నట్లు సెన్హువా వార్తాసంస్థ టోక్యోలో ప్రకటించింది.

యు.పి లో రైళ్ళకు భద్రతా ఏర్పాట్లు

లక్నో, మార్చి 12:—ఉత్తర ప్రదేశ్‌లో రాత్రివేళల రైళ్లలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు.

రాష్ట్రం హోం శాఖ కార్యదర్శి శ్రీ ఎ. కె. ముస్తాఫీ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాత్రి వేళల నడిచే ప్రతి రైలులోనుఇద్దరుసాయుధ గార్డులుప్రయాణం చేస్తారని అన్నారు.

బాజాభాగవతులు



మా తండ్రిగారు కాకర్ల కాకుళస్వామిగారు



ది.9-3-68న పరమపదించినారు. ది. 18-3-68 (సోమవారం) పెద్దకర్మ మా స్వగృహమందు జరుపబడునుగాన తెలియపరచడమయినది.

ఇట్లు
కాకర్ల వెంకటేశ్వరరావు
కాకర్ల దివయ్య చౌదరి
పెదముత్తేవి, 11—3—68.

జననము : 190[illegible]

తిరువేంద్రం కాల్పుల్లో మొత్తం 5 గురు జాలర్ల మృతి

పెక్కు ఆయుధాలు స్వాధీనం

త్రివేంద్రం, మార్చి 12: త్రివేంద్రంకు 8 మైళ్ళ దక్షిణంగా వున్న విజింజాంపోస్తా గ్రామంలో నిన్న రాత్రి మారణాయుధాలతో, రాళ్లతో కొట్లాటకు తలపడిన రెండు పెద్ద వర్గాలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా అయిదుగురు వ్యక్తులు మరణించారు. మరి 8 మంది గాయపడారు.

మరణించిన వారిలో యిద్దరు ఆనుపత్రిలో మృతిచెందగా, మిగతా ముగ్గురు పై సంఘటన జరిగినచోటనే మరణించారు. గాయపడిన ఎనిమిదిమందికి త్రివేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నది.

వ్యక్తిగతమైన తగాదా ఫలితంగాఆదివారం నాడు పూవార్‌లో రెండు పెద్ద వర్గాలమధ్య జరిగిన సంఘర్షణ నిన్నరాత్రి విజింజామ్‌కు విస్తరించింది.

కర్రిపోట్లకు గురిఅయిన మరి 15మందిని త్రివేంద్రంలోని ఆసుపత్రులలో చేర్పడం జరిగింది.

విజింజామ్‌లో నేటి ఉదయం ఈరాత్రి ప్రశాంతంగానే ఉన్నట్లు చెప్పబడుతున్నది.

52 మంది అరెస్టు

ఖడ్గాలు, మరకత్తులు కలిగివున్న 52 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

సంఘర్షణ జరిగిన ప్రాంతంలోని [illegible] గ్రూపులపైన, ప్రత్యర్థులపైన [illegible] దాడిజరిపి పెద్ద పరిమాణంలో మారణాయుధాలను స్వాధీనపరచుకున్నారు.

దవుర్జన్యాలకు పూనుకొన్నసంఘటనలందలాది పూరిపాకలను తగులబెట్టారు.

స్థానిక పోలీసులకు సహాయంగా మిలటరీ ప్రత్యేక బలగాలను లక్ష్యపెట్టి తరలించడం జరిగింది. కల్లోలిత ప్రాంతాలలో తీవ్రమైన పోలీసుస్థి కొనసాగుతున్నది.

దోమ్మాటి పూవార్నా వారు ఎనిమిది పెద్ద నౌకలను, ఎంజ తెప్పలను తగులపెట్టారు. పెట్రోలు బాంబులు విస్ఫోటనం తీగలను తెంపివేయడంవల్ల గ్రామం అంతా అంధకారంలో మునిగిపోయింది.

ప్రతిపక్షాల హర్తాల్

యు.ఎన్.ఐ. వార్తాసంస్థ అందించిన వివరాలు తెలియజేస్తున్నది. పోలీసు కాల్పులపై ప్రతిపాదించబడిన పెక్కు వాయిదా తీర్మానాలపై చర్చకు ముఖ్యమంత్రి శ్రీ [illegible] అనుమతించలేదు. [illegible]

యమన్ లో రైలు ప్రమాదం

[illegible] 200 [illegible]

నెలకు రూ. 750/- మరియు
బహుమతులు సంపాదించుకోండి
మీ విరామ కాలంలో
ఫిలిప్స్ మోడల్
ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్
అమ్మకంచేయండి. ఉచిత
షరతులకు. కాంటీల్ (టాన్‌సిస్టరుకు) వ్రాయండి.
GEMINI TRADERS (APT-11)
Post Box 1607, Delhi 6

పుస్తకములు

"ఆధునాతనకుటీరపరిశ్రమలు" తెలుగుభాషలో వ్రాసిన పుస్తకమందు అనేక లాభదాయకమైన 'గృహపరిశ్రమల'వివరములు వివులముగా వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెల వేలకు వేలు సంపాదించు చున్నారు. దీనియందు 960 పుటలు గలవు. వెల రూ. 15—50. తపాలాఖర్చు 2—00. Cottage Industry (AN16) P.B.1762, Anguri Bagh market, Delhi—6.

ప్రకటన

సర్వారావుపేట కావరస్టులు సన్ని వెంకట పుల్లారావుగారి తాలూకు ఇంటి రిజిష్టరు స్టాంపులు 22—2—68 తేదీన గుంటూరులో నల్ల చెర్రు కట్టమీద పోయినవి. ఆ స్టాంపులు దొరికిన వారు తెచ్చి యిచ్చిన వారికి ఖర్చులు యిచ్చి బహుమతి ఇవ్వబడును. సన్నిధి వెంకటపుల్లారావు. సర్వారావుపేట.

ఆగ్నేయ రైల్వే

టెండరునోటీసు నెం1/RV/LCW

గరుడబిల్లి మరియు విజయనగరం స్టేషనులమధ్య కొత్తగా కట్టదలచిన క్రాసింగ్ స్టేషనుకు సంబంధించిన మట్టి పనులు, వంతెన పనులు, సిబ్బంది వినాన గృహములు, స్టేషను బిల్డింగులు, కేబినులు మరియు యితర అనేక పనులు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఈ క్రింది సంతకము దారునివే టెండర్లు 11—4—1968 తేదీన సా: 3 గంటలవరకు వాల్తేరులో అందుకొనబడి, అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును. ధరావత్తు రు. 4,500/—

టెండరు డాక్యుమెంట్లు రు. 5/—లు చెల్లించి పొందిన రశీదును చూపి, ఈ క్రింది సంతకందారుని ఆఫీసునుండి 10—4—68 తేది సా. 5—30 గం.వరకు పొందవచ్చును.

ఇంజినీర్—ఇన్—చీఫ్, వాల్తేరు.

,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్

వడ్రంగం పనిచేయు ఉద్యోగమునకు ధరఖాస్తులు కోరడమైనది. జీతం : రు. 55—1—60—2—70 స్కేలులోను మరియు మామూలు అలవెన్సులు ఇవ్వబడును. అర్హతలు : ఇండస్ట్రీస్ & కామర్సు డిపార్టుమెంటువారిచే యివ్వబడిన ఆర్టు & క్రాఫ్ట్ (వుడ్‌వర్క్) డిప్లొమా లేక దానికి సమానమైన అర్హత పొంది వుండవలెను. వయస్సు: 30 యేండ్లు నిండియుండరాదు.

ఆటెమ్మ చేయబడిన అన్ని సర్టిఫికేట్లు జతపర్చిన దరఖాస్తులను లేదీ 20—3—1968న లేక అంతకుముందు ఈ ఆఫీసునకు చేరునట్లు పంపవలెను.

ప్రిన్సిపాల్,
ఆంధ్రా మెడికల్ కాలేజి, విశాఖపట్నం—2.

విశాఖపట్నం జిల్లా పరిషత్తు

టెండరు నోటీసు

కేర్ ప్రోగ్రాము క్రిందను ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల మధ్యాహ్న భోజనమునకుగాను విశాఖపట్నం జిల్లా పరిషత్తునకు పంపబడుచున్న ఆహారపదార్థములు అనగా పాలపొడి, గోధుమ అటుకులు, గోధుమమాక, జొన్న మరియు ఆలుగడ్డ మున్నగునవి విశాఖపట్నంలో యున్న రైల్వే గూడ్సుషెడ్డులు నుండి జిల్లా పరిషత్తు గోదాములకున్నూ, మరియు జిల్లా పరిషత్తు గోదాములనుండి విశాఖపట్నం జిల్లాలోయున్న వివిధ పంచాయితీ సమితుల గోదాములకు రాలీపై నర పరా చేయుటకుగాను సేలుచేసిన టెండర్లు 4—4—68 తేది సాయంకాలము 3—00 గంటలవరకు జిల్లా పరిషత్తు ఆఫీసు, విశాఖపట్నంలో పుచ్చుకొనబడును. మరియు సదరు టెండర్లు పరిషత్తు కార్యదర్శిగారిచే అదే దినమున సాయంకాలము 5 గంటలకు తెరువబడును.

టెండరు షరతులు ఇతర వివరములకు గాను రు. 5 లు రుసుము క్రిందను మరియు 0—15 పైసలు సేల్సు టాక్సు క్రిందను మొత్తము రు. 5—15 పైసలు జిల్లా పరిషత్తు జనరల్ ఫండు విశాఖపట్నం ప్రత్యేనకు చలానా రూపమున జమ కట్టి, జిల్లా పరిషత్తు ఆఫీసు నుండి సదరు టెండరు షరతులు 30—3—68 తేదీలోగా పొందవలయును. సదరు ఫారములు ఉదయం 10—30 గంటలనుండి సాయంత్రం 5—00 వరకు ప్రతిదినము ఆఫీసు తెరచిన దినములలో సదరు ఆఫీసులో పొందవచ్చును.

కార్యదర్శి,
జిల్లా పరిషత్తు, విశాఖపట్నం.

ఇళ్లెందు గ్రామ పంచాయతి

వేలం ప్రకటన

ఖమ్మంజిల్లా ఇళ్లెందు గ్రామపంచాయతీకి సంబంధించిన 14 — డి. టి. ట్రాక్టర్ (14—H.P.) మరియు, పైలరును, 25—3—68 న తేదీ ఉదయం 11—00 గంటలకు ఇళ్లెందు గ్రామ పంచాయతి కార్యాలయములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గారిచే వేలం చేయబడును. ఇతరవివరములుకార్యాలయంనుండి తెలుసుకొనవచ్చును. (సం) సోమేంద్ర కుమార్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,

తంతి తపాలా శాఖ

1968-69 సంవత్సరమునహైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరములుమరియు పరిసర ప్రదేశములందు జిల్లా మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాదువారి ఆధికారముక్రింద యున్న టెలిఫోను ఎక్చేంజి భవనములకు బ్యాక్కి దానికి రు. 5000/—ల వరకు వార్షిక మరామతులు చేయునిమిత్తము మరియు స్వల్ప పనులు (పెట్టివర్క్స్) నిర్వహించుటకుగ్రాష్ట్ర పి. డబ్ల్యు. డి., హైవేస్, సి. పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్., రైల్వేలలో ఆమోదము పొందియున్న కంట్రాక్టర్లనుంచి సీలుచేసిన టెండర్లు భారతాధ్యక్షుని తరపున 28—3—68 మ. 3 గంటలవరకు కోరడమైనది.

టెండరుఫారం వగైరా జిల్లామేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాద్—33 వారి కార్యాలయములో రు. 0—25 పైసలు చెల్లించి (తిరిగి యివ్వరు) అన్ని పనిరోజులలోనూ ఉ. 10 గం. నుంచి సా. 3 గం.వరకు పొందవచ్చును. టెండర్లు, 28, మార్చి, 1968 తేది సా. 4 గంటలకు తెరువబడును. జిల్లా మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాదు వారిచే ఏ టెండరునుగాని నిరాకరించు అధికారము రిజర్వుచేసుకొనడమైనది.

davp-311(72)/67

మరణము

మా తండ్రిగారైన కొత్తపల్లి సుబ్బయ్యగారు 7—3—1968 తేది గురువారం ఉదయం 9—10 గంటలకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

8—3—1968 తేది సోమవారం పెద్దకార్యము చేయుటకు నిర్ణయించినారు. గావ తెలియవర్చడమైనది. ఇట్లు కుమారులు
కొత్తపల్లి శేషారావు,
కొత్తపల్లి శ్రీరాములు,
కొత్తపల్లి నాగేశ్వరావు,
కొత్తపల్లి సత్యనారాయణ,
అత్తిలి, తేది 9-3-68 } కొత్తపల్లి రామారావు అండ్ గోదావరి సుబ్బాయమ్మ.

రైల్వేలనిర్వహణకు ప్రజా సహకారం

శ్రీ పూనాచా విజ్ఞప్తి: రైల్వే బడ్జెట్ పై చర్చకు సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 12:

ఆందోళనలు, సమ్మెల సమయంలో దాడులకు రైల్వేలను గురిచేయవద్దని రైల్వేమంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నిన్న చేశ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

రైల్వేబడ్జెట్‌పై నాలుగు రోజులపాటు జరిగిన చర్చకు శ్రీ పూనాచా రాజ్యసభలో జవాబిస్తూ, రైల్వేలు సాఫీగా నడవడానికి ప్రజల సహకారం మొత్తంగా లభించకపోయినట్లయితే వచ్చే ఏడాది రైల్వేలక్ష్య మెరుగుగా వుండబోదని అన్నారు.

నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రైల్వేలు తమ శాయశక్తులా కృషిచేస్తాయని, అయితే వాటి అనుదిన సరకుల రవాణా ప్రయాణికుల చేరవేత కార్యక్రమంలో జోక్యం చేసుకొన్నట్లయితే జరిగేది అంతగా వుండదని ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ భాగాలలో సమ్మెలు, ఆందోళనలవల్ల రైల్వేపాలన బాగా దెబ్బతిన్నదన్నారు. జనవరి 26వ తేదిన గౌహతిలో జరిగిన కొట్లాటలవల్ల దాదాపు 1500 వ్యాగన్లు వినికిరాకుండా పోయాయని ఆయన అన్నారు.

భాషాందోళన, రైల్వేలపై దానిదుష్పరిణామాల గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఇలాంటి సమస్యలపై ప్రజల యిబ్బందులను, రైల్వేల వేపు మళ్లించినట్లయితే దానివలితంగా ఆదాయం విపరీతంగా పడిపోగలదని ఆయనన్నారు.

శాంతి, భద్రతల పరిస్థితి మెరుగుపడినట్లయితే, వచ్చే ఏడాది సరకుల రవాణా పరిమాణం 70 లక్షల టన్నులు పెరగగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఈ ఏడాది పంటలు బాగావండే అవకాశం వున్నందువల్ల కూడా, రైల్వేనిర్వహణస్థాయి పెరిగే అవకాశం వుందన్నారు.

ప్రయాణికుల భద్రతకు సంబంధించిన రైల్వేభద్రతా పాలనను ఒకరి అధికారంక్రిందకే తీసుకొని రావాలని పలువురు సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో తాను ఏకీభవిస్తున్నానని, ఇది మంచి సూచనలని తాను అనుకొంటున్నానని ఆయన చెప్పారు. అయితే శాంతి, భద్రతల సమస్య రాష్ట్రాలకు సంబంధించినది కాబట్టి రాష్ట్రప్రభుత్వాల సహకారం లేకుండా అలాంటి భద్రతా చర్యలను ఎలా అమలు జరపగలమని ఆయన ప్రశ్నించారు.

ఈ సందర్భంలో ప్రయాణికులకు మరింత భద్రతను కల్పించడంకోసం రైల్వేరక్షకదళం పనిచేసే తీరును గురించి శాంతిలోషా సంఘం పరిశీలించబోతున్నదనిఆయనచెప్పారు. ఉన్నతాధికారసంఘం నివేదిక అందగానే తగు చర్యలు తీసుకోగలమని ఆయన అన్నారు.

మూడవ తరగతి ప్రయాణికులకు అవసరమైన వసతులను సమకూర్చలేకపోయామని ఆయన అంగీకరించారు.

కొందరు రైల్వేలలో ప్రయాణికుల రాకపోకల గురించి ప్రస్తావిస్తూ, పది సంవత్సరాలలో ఈ ట్రాఫిక్ రెండింతలు కాగలదన్నారు.

రైల్వేలు ఆవిరితో నడిచే యింజన్లనుండి ఆధారపడే బదులు ఎక్కువ వ్యయం కాగల డీసెల్ యింజన్లను ప్రవేశపెట్టడాన్ని విమర్శిస్తూ, అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నిరేన్‌ఘోష్ చేసిన ప్రకటనను శ్రీ పూనాచా ప్రస్తావిస్తూ, రైల్వే ట్రాఫిక్‌లో సగటున 38—5 శాతాన్ని 776 డీసెల్ ఇంజన్లు లాగుతుండగా, 10 వేలవరకు వున్న ఆవిరి యింజన్లు 44 శాతం వనిని నిర్వహిస్తున్నాయని తెలిపారు.

ప్రపంచ బ్యాంకీమాటను పాటించడంకోసం రైల్వేలు డీసెల్ యింజన్లను ప్రవేశపెట్టాయన్న ఘోష్ ఆరోపణను ఆయన తిరస్కరించారు.

డీసెల్ ఇంజన్లను తయారు చేయడానికి విడిభాగాలలో 54 శాతంమేరకు దేశంలోనే తయారు చేస్తున్నామని, ఈ శాతం త్వరలోనే 84కు పెరగగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

చక్కెరపంపిణీ విధానం సవరణ

రాజ్యసభలో జగ్‌జీవన్ రామ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 12 : చక్కెరఉత్పత్తి పరిస్థితి మెరుగుదల అయి, ప్రభుత్వం తన పంపిణీ విధానాన్ని, జనాభా, వినియోగాల ప్రాతిపదికగా సవరించుకొనగలదని ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

చక్కెర పంపిణీ దేశమంతటా ఒకేవిధంగా వుండడం సాధ్యంకాదని, అయితే వ్యత్యాసం తొలగింపునకు ప్రభుత్వం కృషి చేయగలదని ఆయన అన్నారు.

శ్రీ వి. ఎస్. చార్లియా (జనసంఘం) ప్రారంభించిన అర్థగంట చర్చలో జోక్యం చేసుకుంటూ ఆయన పైవిధంగా అన్నారు.

శ్రీ జగ్‌జీవన రామ్ ప్రకటన అనంతరం శ్రీ నిరేన్‌ఘోష్ మాట్లాడుతూ, చక్కెర కంట్రోలును పాక్షికంగా తొలగించినందుకు ఒక కేంద్రమంత్రి చాలా డబ్బు జేబులో వేసుకున్నారని ఆరోపించగా, మంత్రి కోపంగా బల్లపై బాదుతూ, "నీవు ఆరోపణకు సవాలు చేస్తున్నాను" అని కేకలువేశారు.

తాము చెప్పేది "బజార్లో అనుకొంటున్న మాట" అని, ఖండించవలసింది మంత్రి అని శ్రీ నిరేన్‌ఘోష్ అన్నారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ : మీపార్టీ వర్తకుల నుంచి సభ్యుడికి డబ్బు లభించింది. అందుకే ఆయన ఈ విధంగా మాట్లాడుతున్నారు.

ఈ ఆరోపణలను అణుమాత్రాన్నైనా ఋజువు చేస్తే తాము సంతోషిస్తామని శ్రీ నిరేన్‌ఘోష్ అన్నారు.

చక్కెర కంట్రోలును పాక్షికంగా తొలగించడానికి దారితీసిన పరిస్థితులను ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎం.డి.పెరిగ్నా, శ్రీఘోష్ చాలా బాధ్యతారహితమైన ప్రకటన చేశారని పేర్కొన్నారు.

ఆకాశవాణి

గురువారం, మార్చి 14

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడ వెళి 7.30 సంగీత శిక్షణ 7.50 బజారు ధరలు.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గ్రామం 1.40 చిత్రసీమ 2.00 వాతావరణ సూచన.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 గ్రామంలో మా 7.15 వెయిటుబాటు 7.30 చిత్రసీమ 8.40 ప్రణయం 9.15 ఢిల్లీ నుండి రిలే 10.00 హరివిల్లు 10.40 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధావళి 6.50 బజారు ధరలు 6.55 నిరామ సంగీతం 7.15 వి. బి. కనకదుర్గ 7.30 సంగీత శిక్షణ 7.45 వీణ.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వి. బి. కనకదుర్గ 2.00 వాతావరణ సూచన.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 బాలవిహార్ 6.30 చిత్ర తరంగిణి 7.15 పాట నిపుణ 7.45 రాగం, తానం, పల్లవి 8.40 గానమధుర 9.30 అ.భా.రూపక కార్యక్రమము 10.00 హరివిల్లు 10.30 జనగణమన.

"లెవీ" ఇవ్వని రైతులపై చర్య

ఆకివీడు, మార్చి 11—ఇక్కడకు సమీపంలో వున్న కాళ్ల కొనలపల్లి మొదలగు గ్రామాలపై ఏలూరు సి. ఐ. డి. బ్రాంచి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పారిరావు, భీమవరం ఎ. ఐ. పి. వో. శ్రీ ఎ. మాధవరావు, సివిల్ సప్లైస్ సిబ్బంది రిజర్వు పోలీసు సిబ్బంది కలిసి ఇటీవల పై గ్రామాలపై దాడిజరిపి సుమారు 3,500 ధాన్యం బస్తాలను స్వాధీనపర్చుకొనివెళ్లవలసిన ఆ రైతులపై కేసు పెట్టి ఆకివీడు పోలీసు స్టేషనుకు అప్పగించిరి. స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. తులసీదాస్ శాంతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుప్పనిపూడి గ్రామంలో 22 ధాన్యం గాదులకు సీళ్ళు

ఇక్కడకు 2 మైళ్ళ దూరాన వున్న కుప్పనిపూడి గ్రామంలో భీమవరం అసిస్టెంట్ గ్రెయిన్ పర్చేజింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అద్దాలమాధవరావు స్థానిక సివిల్ సప్లయి ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఇశ్రాయిల్‌రాజు సివిల్ సప్లయి సిబ్బంది సదరు గ్రామంపై దాడి జరిపి 22 ధాన్యం గాదులకు సీళ్లు వేశారు. సుమారు 4,500 బస్తాల ధాన్యం వుంటుదని అంచనా వేస్తున్నారు. కుప్పనిపూడి గ్రామం రైతులు "లెవీ ధాన్యం ఇవ్వనందువలన ఈ దాడి జరిపినట్లుగా మా విలేఖరికి తెలియజేశారు.

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్యక్రమం

తూర్పు గోదావరిజిల్లాలో 68—69 సంవత్సరానికి, అధిక రాబుబడినిచ్చే పరివంగడం ఖరీఫ్‌కాలంలో 62400 ఎకరాలలోను, రాబీ కాలంలో 63,400 ఎకరాలలోను వేయాలని నిర్ణయించారు.

కాకినాడలోని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ వద్ద దాదాపు 10 వేల టన్నుల ఎరువులు ప్రస్తుతం ఉన్నవి. ఇంకా 15 వేల టన్నులు లభ్యం కాగలవని అనుకుంటున్నారు.

68—69 లో రు. 14.24 లక్షల విలువైన క్రిమిసంహారక ఔషధాలు అవసరము కాగలవు. ఒక లక్ష రూపాయల విలువగల పరికరాలుకూడా అవసరము అవుతాయి.

సాంద్ర ఎరువుల పథకం క్రింద 68—69లో రెండు వంటలకు రు. 11 లక్షల మేరకు ఋణాలు కావలసి ఉంటుందని తెలియజేయబడింది.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 500 ఎలక్ట్రిక్ పంపుసెట్లు నెలకొల్పటం జరిగింది. ఇంతవరకు రు. 40 లక్షలదాకా దీర్ఘకాలిక ఋణాలు వంపిణీ చేయబడింది.

పంచాయతీలలో ఇళ్లపై ప్రత్యేకపన్ను విధింపు

గెజెట్‌లో నిబంధనల ప్రకటన

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 11 : ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీచట్టం (1964) క్రింద ఇండ్లపై ప్రత్యేకపన్ను విధింపునకు సంబంధించిన నిబంధనలను ప్రభుత్వం గెజెట్‌లో ప్రకటించింది

బురాయిలద్వారా సిటీసరఫరా, విద్యుద్దీపాల నిర్వహణ పక్కాడ్రయినేజి మొదలైన ఏర్పాటుకోసం ఇళ్లపై ప్రత్యేకపన్ను విధించడానికి ఈ నిబంధనలప్రకారం పంచాయితీలకు అధికారం లభిస్తుంది.

ఈ ప్రత్యేక పన్నును అసలు ఇంటిపన్నుపై సర్చార్జీగా విధించాలి. దానికి కనుక గరిష్ట పరిమితికూడా నిర్ణయించబడింది.

నీటి సరఫరాకు ఇంటిపన్నుపై 15 శాతానికి తగ్గకుండా 25 శాతానికి మించకుండా విద్యుద్దీపాల ఏర్పాటుకు 5 శాతానికి తగ్గకుండా 15 శాతానికి మించకుండా, డ్రయినేజికి 10 శాతానికి తగ్గకుండా 15 శాతానికి మించకుండా సర్చార్జీ విధించాలి.

ఈ పన్ను విధింపునకు సంబంధించిన ప్రతి ఒక్క ప్రతిపాదనను పంచాయతీ ఆఫీసర్ ద్వారా కలెక్టర్‌కు పంపాలి.

—:o:—

కలకత్తా కొన్నిచోట్ల ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు రద్దు

విద్యార్థుల అల్లర్ల ఫలితం

కలకత్తా, మార్చి 12 : కలకత్తా, హౌరాలలో ఎస్. ఎస్ ఎల్. సి. పరీక్షార్థులు నిన్న ఎనిమిది కేంద్రాలలో పర్యవేక్షకులను విరగకొట్టి, కొందరు సహ పరీక్షార్థులనుకొట్టిన ఫలితంగా సెకండరీ విద్యాబోర్డు ఆ కేంద్రాలలో పరీక్షలు రద్దుచేసింది.

ప్రశ్నాపత్రాలు కటినంగా వున్నందుకు, పరీక్షార్థులు కూర్చొనడానికి తగినసౌకర్యాలు విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు.

ఈ అల్లర్లుచేసినవారిలో అత్యధిక సంఖ్యాకులుపై కేసు విధించాలని బోర్డుప్రతినిధి ఒకరు తెలియజేశారు.



ప్రపంచ వాణిజ్య ప్రదర్శనలో ఫుడ్స్, ఫాట్స్, ఫ్రిజిలైజర్స్ పెవిలియన్

న్యూఢిల్లీ, మార్చి 8: [illegible] ఇంకు 30 లక్షల విలువ గల ద్రవ్యం గడించిన యూనైటెడ్ టేస్ట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ 1967 లో 21 లక్షలు గడించింది.

[illegible] ఈ కంపెనీ త్వరలో [illegible] పదార్థములను, పండ్లపదార్థములను [illegible] విదేశాలకు [illegible] ఏర్పాట్లు చేయుచున్నదనియు కంపెనీ డైరెక్టర్ ఎస్. బి. గోయంకాయు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఎస్. డి. వర్మయు పత్రికా ప్రతినిధులకు వివరించారు.

రేషంలోపమనివారణపనులకు రు 37 లక్షల కేటాయింపు

శాసనసభలో మంత్రి వి. బి రాజు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12:— స్థానిక సహకార సంఘ సమితులకు 37 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు శాసనసభలో తెలిపారు.

శ్రీ భీమరావు నరసింహం ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 1967 డిసెంబర్ 27 నాటికి 33 లక్షల రూపాయలు నిధికి కలవని, రెవిన్యూశాఖ 6 లక్షల రూపాయలుంచగా మిగిలిన 27 లక్షల 39 లక్షల రూపాయలు అయినట్లు అన్నారు.

[illegible] కర్నూలు, అనంతపురం, పశ్చిమ గోదావరిజిల్లాలలోనుంచి నిధి కరాణాకు 1.60 లక్షల ఖర్చు పెట్టడం జరిగిందని, రెవిన్యూశాఖ నిధి కింద 40 వేల రూపాయలు ఖర్చు పెట్టారు.

[illegible] కార్యక్రమాలకుగాను 37 లక్షల రూపాయలు [illegible] విధంగా ఖర్చు పెట్టారు.

[illegible] 10 లక్షలు, విశాఖపట్నం 10 లక్షలు, తూర్పు గోదావరి రెండు లక్షలు, కృష్ణా, రెండు లక్షలు, చిత్తూరు 2 లక్షలు, కడప లక్షన్నర, అనంతపురం, ఆరు లక్షలు, నల్గొండ మూడు లక్షలు, నెల్లూరు ఒకలక్ష రూపాయలు ఖర్చు పెట్టారు.

—:o:—

తెలిగ్రాఫ్ సిబ్బంది యూనియన్ కార్యవర్గం

విజయవాడ, మార్చి 11 : బకింగ్‌హాంపేట టెలిగ్రాఫ్‌శాఖ 4 వ తరగతిసిబ్బంది 9 వ లేదీన సమావేశమై రాబోయే దిగువవారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షుడు శ్రీ ఎ. సన్యాసిరావు, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. జి. కె. రావు, కార్యదర్శి కె. రాఘవరాజ, సహాయకార్యదర్శి శ్రీ ఎ. కృష్ణమూర్తి, కోశాధికారి జి. వెంకటప్పయ్య.

జుజ్జూరులో అగ్నిప్రమాదం

నందిగామ, మార్చి 12 : శివ తేదీ సమీపాన్నం గం. 3—15 లకు నందిగామ తాలూకా జజ్జూరు గ్రామంలో 3 పూరిండ్లు, 1 గడ్డివాము, పుగాకు సందిళ్లు తగులబడిపోయినవి. సుమారు దీపావళిరూపాయలు నష్టం వాటిల్లినది.

మార్కెట్ ధరలు

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందించిన 12—3—68 నాడు ఉత్పత్తిదారులనుండి కొనుగోలుచేసిన వ్యవసాయ పంటల టోకు ధరల—క్వింటాలు ధరల—క్వింటాలులేదా 100కిలోగ్రాములు లేదా 220 పౌండ్ల పౌనుల పంచి, అర్రులు, పప్పులు సరుకు ధరలురూ.లు, పైసలలో

ధాన్యం:

నంబర్ 1	55—00
జి. ఇ. బి. 24	55—00
కిచిడీ	55—00
నవ్వాలు	55—00
మొదనవ్వాలు	55—00
మొలకొలుకులు	55—00
అక్కులు	46—00

మిల్లు బియ్యం:

నంబర్ 1	86—42
జి. ఇ. బి. 24	86—42
కిచిడీ	86—42
నవ్వుకృష్ణ కాటుకలు	86—42
నవ్వాలు	86—42
మొదనవ్వాలు	86—42
మొలకొలుకులు	86—42
అక్కులు	72—69

జనపనార:

విజయనగరం	1వ రకం	85—74
	2వ రకం	74—04
	3వ రకం	75—02
ఆముదాలవలస	1వ రకం	80—00
	2వ రకం	74—66
	3వ రకం	70—66
కలకత్తాలో: ఆస్సాంబాణ		100—04

వేరుశనగ కాయలు:

విజయవాడ	86—95
ఆదోని	103—25
విజయనగరం	93—33
అనంతపురం	—
చిత్తూరు	90—00
కడప	91—25
ఆముదాలవలస	93—02
మచిలీపట్నం	80—43
తెనాలి	90—00

వేరుశనగ పప్పు:

చిత్తూరు	128—00
కడప	131—25
విజయవాడ	125—00
నంద్యాల	—
విజయనగరం	136—00
ఆదోని	135—00
ఆముదాలవలస	140—00
మచిలీపట్నం	—

వేరుశనగ నూనె:

చిత్తూరు	269—00
తెనాలి	277—50
అనంతపురం	—
విజయనగరం	266—66
నంద్యాల	—
విజయవాడ	268—90
గుంటూరు	—
ఆదోని	244—00
ఆముదాలవలస	270—00
మచిలీపట్నం	280—00

అవరాలు: కందులు:

విజయవాడ	116—00
రాజమండ్రి	—
విజయనగరం	130—00
పార్వతీపురం	113—00
ఒంగోలు	—

మినుములు:

విజయవాడ	117—00
రాజమండ్రి	—
విజయనగరం	102—00
ఆముదాలవలస	102—00
పార్వతీపురం	95—00
ఒంగోలు	127—00

పెసలు:

విజయవాడ	110—00
రాజమండ్రి	—
గుంటూరు	—
విజయనగరం	105—00
ఆముదాలవలస	104—00
ఒంగోలు	122—00
పార్వతీపురం	98—00

శనగలు:

విజయవాడ	150—00
గుంటూరు	—
విజయనగరం	—

బీడీపప్పు:

వేటపాలెం—అమెరికన్ రకం	1063—63
ఇండియన్	963—63
[illegible]	772—72
[illegible]	590—90
[illegible] :	
[illegible]	—
బద్దలు	—
ముక్కలు	

బెల్లం—1 వ రకం

అనకాపల్లి	14[illegible]
హిందూపురం	167—0[illegible]
చిత్తూరు	127—50
తాడేపల్లిగూడెం	—
తుని	—

2—వ రకం:

అనకాపల్లి	130—00
హిందూపురం	145—00
చిత్తూరు	118—00
తాడేపల్లిగూడెం	—
తుని	—

2—వ రకం:

అనకాపల్లి	121—00
హిందూపురం	130—00
చిత్తూరు	114—00
తాడేపల్లి గూడెం	—
తుని	—

పసుపు—కొమ్ములు:

మగ్గరాయి	182—50
[illegible]	165—00

దుంపలు:

మగ్గరాయి	142—00
[illegible]	137—50

వచ్చిబుర్పి—లావురకం:

విజయవాడ	35—00
ఏలూరు	—
రాజమండ్రి	—

వచ్చిబుర్పి—సన్నరకం:

విజయవాడ	35—00
ఏలూరు	—

నువ్వులు: ఎర్రవి తెల్లవి

[illegible]	—	—

చింతపండు:

హిందూపురం :	ఒకటవ రకం	170—00
	రెండవ రకం	145—00
చిత్తూరు		140—00
పొగాకు ఉత్తరాది విజయవాడ		200—00

నిమ్మకాయలు (1000కి) పెద్దవి:

విజయవాడ	35—00
ఏలూరు	—
తెనాలి	30—00

నిమ్మకాయలు: చిన్నవి;

విజయవాడ	20—00
తెనాలి	18—00

ప్రత్తి:

ఆదోని	ముంగారి	120—00
	పొలం	120—00
	లక్ష్మి	80—00

ఉల్లిపాయలు:

తాడేపల్లిగూడెం	బళ్ళారి రకం	15—00
తాడేపల్లిగూడెం	తిరువూర్ రకం	25—00
విశాఖపట్నం		—
హిందూపురం	బళ్ళారి	30—00
	నాటు	25—00
కడప	బళ్ళారిరకం	16—20

బొప్పాయి:

అనంతపురం—	తెల్లవి —
అనంతపురం—	పచ్చవి —

నెయ్యి:

ఒంగోలు	760—
గుంటూరు	—

బిర్రి:

గుంటూరు :	1వ రకం	—
	2వ రకం	—
కడప	తాలూరకం	210—00

పచ్చవి: 1 వ రకం 2వ రకం

తుని	180—00	160—00

కొబ్బరి కాయలు (1000కి)

విజయవాడ :	కొత్తవి	400—00
	పాతవి	500—00
రాజమండ్రి:	కొత్తవి	—
	పాతవి	—
పాలకొల్లు :	కొత్తవి	280—00
	పాతవి	400—00

కరీంనగర్ పరిపాలన ప్రభుత్వ అసంతృప్తి

హైదరాబాద్, మార్చి 11: 65—66 సంవత్సరంలో కరీంనగర్ పరిపాలన అసంతృప్తి కరంగానే ఉంటోందని పరిపాలనా నివేదికను విమర్శిస్తూ ప్రభుత్వం తెలిపింది.

పరిపాలనా నివేదిక వివరంగా లేదని కార్యనిర్వాహక సంస్థలు తెలిపేటట్లు నివేదిక సంపాదనికూడా ప్రభుత్వం హెచ్చరించింది. పురపాలక

నీళ్లట్యాంక్ బద్దలై ఇద్దరి దుర్మరణం

తిరుమలగిరి క్షేత్రంలో దుర్ఘటన: 14 మంది కి గాయాలు

(స్వకీయ విలేకరి)

జగ్గయ్యపేట, మార్చి 12 : ఇచ్చటికి మూడు మైళ్లలోవున్న యాత్రాస్థలమైన శ్రీ తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి క్షేత్రపటములో కొత్తగా నిర్మించిన నీళ్లట్యాంక్ బద్దలై ఇద్దరు దుర్మరణం పాలైనారు. వీరు స్వామిదర్శనార్థం వచ్చిన యాత్రికులు. ఒకరు తిరుమలగిరి కాపురస్తుడు పోతరాజు జగ్గయ్య. మరొకరు బమ్మం తాలూకా వయనంపల్లి కాపురస్తురాలు చాకలి చల్లకొండ నర్సమ్మలు. నూతనముగా పదిరోజుల క్రిందట నిర్మింపబడిన తతీ వాటర్‌ట్యాంకు అకస్మాత్తుగా నాలుగుప్రక్కల గోడలు విచ్చుకొని కూలిపోయి, అందులోని 2, 3 వందల బిందెల నీరు పైనబడటంతో పోతరాజు జగ్గయ్య, నర్సమ్మలు అప్పటికప్పుడే మరణించారు.

9 సం.ల వయస్సుగల బాలిక (చల్లకొండ నరసమ్మ కూతురు) తిరుమలగిరి పోతరాజు నాగేశ్వరరావు (నీరు తోడించు ఇంజన్ డ్రైవరు) నల్లబండగూడెం గ్రామానికు చెందిన పుసపని ఈ గ్రామాలు ఆంధ్ర నరిపద్దుల లోపలే ఉన్నవి. కనుక వివాదమేమీలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టంచేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ గ్రామాలనంగతి ప్రస్తావించగా ముఖ్యమంత్రి పైవిధంగా చెప్పారు.

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామాలు

ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చించే పని లేదని

బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాదు, మార్చి 12 : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దున కొట గ్రూపు గ్రామాల విషయం ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చించబోనని, చర్చించాల్సిన ఆగత్యం లేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ఖచ్చితంగా చెప్పారు.

ఇటీవల ఈ గ్రామాల విషయం ఉభయ రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైన సంగతి తెలిసినదే.

ఇటీవల ఒరిస్సా ముఖ్యమంత్రి ఈ సమస్యపై చేస్తున్న ప్రకటనమూస్తే మేకపోతు గాంభీర్యం ప్రదర్శించేవిగా పుస్తవని ఈ గ్రామాలు ఆంధ్ర నరిపద్దుల లోపలే ఉన్నవి. కనుక వివాదమేమీలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టంచేశారు.

స్టేట్ బ్యాంకు వడ్డీ రేట్లు తగ్గింపు

బొంబాయి, మార్చి 11: తమ డిపాజిట్లు అప్పులపై వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ స్టేట్‌బ్యాంకు నేడొక ప్రకటన చేసింది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

సేవింగ్స్ బ్యాంకు ఖాతాలపై వడ్డీని నాలుగు శాతంనుంచి మూడుస్వరశాతానికి తగ్గించారు. ఇది వచ్చేఏప్రిల్1నుంచి అమలులోకి వస్తుంది. సేవింగ్స్ బ్యాంకు డిపాజిట్ అకౌంట్లపై (91 రోజుల నోటీసుపై) ఆ తేదీనుంచి 4 శాతం వడ్డీ ఇస్తారు.

ప్రయివేటు రంగంలోని కమర్షియల్ బ్యాంకులు కూడా త్వరలో తమ కొత్త వడ్డీ రేటు ప్రకటిస్తాయి.

స్టేట్‌బ్యాంకు ఇచ్చే అప్పులపై వడ్డీ రేటు ఏడున్నర శాతంనుంచి 7 శాతానికి తగ్గిస్తూ ప్రకటన చేసింది.

ఎం. పీ. ఆఫీసులో 47 మంది అరెస్టు

కప్ అవార్డు అమలు

వ్యతిరేక ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 11: 5 గురు సంయుక్త సోషలిస్టుపార్లమెంటు సభ్యులు సహా అరెస్టు అయినవి47మంది కప్ అవార్డు వ్యతిరేకప్రదర్శకులకు నేడు కోర్టులేచే వరకు శిక్ష విధించడం జరిగింది. అరెస్టు అయినవారిలో ఎం. పీ.లలో శ్రీ రాజనారాయణ, శ్రీ నాథిరామ్, శ్రీఅర్జున్ సింగ్, భదారియా, నిహాల్‌సింగ్, కామేశ్వర్ సింగ్‌లున్నారు. వీరు రాష్ట్రపతి భవన్‌కు కప్ అవార్డు అమలు పై తమ వ్యతిరేకతను వ్యక్తం చేయడానికి బయలుదేరినప్పుడు అరెస్టు అయ్యారు.

ఈ ప్రదర్శకులంతా కె. శే. లోహియా గృహంవద్ద సమావేశమై, రాష్ట్రపతిభవన్‌కు పయనమై వెళ్తూండగా అరెస్టులు జరిగాయి.

నటుడు సూరిబాబు మృతి

విజయవాడ, మార్చి 12: ప్రఖ్యాత నాటక, సినీనటులు శ్రీ పి. సూరిబాబు యీ రోజు మధ్యాహ్నం 1—45గంటలకు డా. పిన్నమనేని వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో మరణించారు గత 20 రోజులగా వారు జబ్బుతో బాధపడుతున్నారు. వారివయస్సు 57సంవత్సరాలు.

వారి భార్య ప్రఖ్యాత నటి శ్రీమతి రాజేశ్వరి. కుమార్తెలు,మనుమలు,మనుమరాళ్లువున్నారు.

మద్రాసులో తెలుగువారికి మాతృభాషలో విద్యా బోధన

ఆందోళన పడవలసిన పనిలేదని

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12: అల్పసంఖ్యాక వర్గాలవారికి మాతృభాషలో విద్యాబోధన సదుపాయాలు కల్పించడానికి మద్రాసులో సహా దక్షిణమండల ప్రాంతీయ సంఘంలో సభ్యత్వం గలిగిన అన్నిరాష్ట్రాలు ఇదివరకే అంగీకరించడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో అన్నారు.

శ్రీయుతులు టి. సి. రాజన్, పి. రామచంద్రారెడ్డి ప్రతిపాదించిన సావధానతీర్మానంపై ఒకప్రకటనచేస్తూ,మద్రాసుప్రభుత్వం ద్విభాషాసూత్రాన్ని అంగీకరించినంతమాత్రాన, అల్పసంఖ్యాక భాషవారలకు కల్పించే సదుపాయాలను రద్దుచేస్తుందని తాము భావించడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. మద్రాసు శాసనసభలో ఒక ప్రకటన చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై కూడా అల్పసంఖ్యాక వర్గాలవారికి మాతృభాషలో విద్యాబోధన సదుపాయాలు ఇదివరలో వలెనే కొనసాగింపబడుతాయని చెప్పారని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. అందుచేత ఆ రాష్ట్రంలోని తెలుగు విద్యార్థులు విద్యాబోధన విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

అంతకుముందు తీర్మానంపై మాట్లాడుతూ, మద్రాసు రాష్ట్రంలో 80 లక్షల ఆంధ్రులు ఇప్పటికీ నివసిస్తున్నారని, వారి పిల్లలకు విద్యాబోధన విషయంలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 15 ఉన్నతపాఠశాలలను, 300 ప్రాథమిక పాఠశాలలను నిర్వహిస్తోందని శ్రీ పి. రామచంద్రారెడ్డి అన్నారు. మద్రాసు ప్రభుత్వం ద్విభాషాసూత్రం ఆమోదించినందువల్ల ఈ పాఠశాలల్లో తెలుగులో విద్యాబోధనగూర్చి విద్యార్థులు ఆందోళనచెందుతున్నారని ఆయన చెప్పారు.

నాటక చన, రంగమంపై సదస్సు

సాహిత్యములో తత్వ చింతన, బాలవాఙ్మయముపై ప్రసంగాలు

విజయవాడ, మార్చి 11: నేడు నాటకరంగంలోను, నాటకరచనలోను, నాటకప్రదర్శనలోను ఒక అవ్యవస్థ నెర్పడిందని యీరోజు యిక్కడ రామమోహన గ్రంథాలయంలో జరుగుతున్న కృష్ణా జిల్లారచయితల ద్వితీయ సభల ముగింపు సమావేశంలో ఏర్పాటు చేయబడ్డ సాంస్కృతిక సదస్సులో శ్రీ రాధాకృష్ణమూర్తి, శ్రీ గొల్లపూడి మారుతీరావు స్పష్టంచేశారు. అయితే భవిష్యత్తు విషయంలో నిరాశకు అవకాశంలేదని కూడా వారు స్పష్టంచేశారు. ఈ సదస్సులో పాల్గొన్న శ్రీ ఎస్. జగన్నాథ్ తెనుగులో సినిమా స్క్రిప్టు రచనపై ప్రసంగించారు.

చివరలో ధారా సోదరులు శ్రీయుతులు ధారా రామనాథశాస్త్రి, రాధాకృష్ణమూర్తి, సత్యనారాయణశర్మగారలు నవరసభరితమైన నాట్యావధానం ప్రదర్శించి రసికుల రంజింపచేశారు. ఈ నాట్యావధానంలో పువ్వుకులడిగిన పౌరాణిక, చారిత్రక, సాంఘిక సన్నివేశాలకు అనువైన యితివృత్తాన్ని సంభాషణలు సమకూర్చుకొని ప్రదర్శించారు. ఈ సదస్సుకు శ్రీ జి. కామరాజు అధ్యక్షత వహించారు.

అంతకుముందు బాలవాఙ్మయము,సాహిత్యములో తత్వచింతన అనే విషయాలపై శ్రీయుతులు బి. వి. నరసింహారావు, ఏటుకూరి బలరామమూర్తి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శిష్టా సంజీవరావునిర్వహించారు. శ్రీ బి. వి. నరసింహారావు తమ ప్రసంగంలో బాలలు శబ్ద వాఙ్మయ(బ్రహ్మాలు అని నిర్వచించారు. వారి ముద్దు పల్కులలో లయ, యతి, ప్రాసలు వాటంతటవే దొర్లుకొస్తాయన్నారు. శ్రీ ఏటుకూరి బలరామమూర్తి ప్రసంగిస్తూ, సాహిత్యంలో ఆవేశంతో పాటు ఆలోచన కూడా మిళితమై ఉంటుందన్నారు. అయితే గత 30 సంవత్సరాల సాహిత్య చరిత్రలో ప్రాచీనులు ప్రవచించిన సమగ్రతత్వ సిద్ధాంతం మరుగున పడిపోయి రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యల ఆధారంగా జీవిత సమస్యలకు విడివిడిగా తాత్కాలిక పరిష్కారములు సమకూర్చుకుంటూ వర్తమానాన్ని సుఖవంతంగా మలుచుకోటానికి ప్రయత్నం ప్రతిబింబిస్తోంది అన్నారు.

ఈ ఉదయం కథా సాహిత్యాన్ని గురించి శ్రీయుతులు పురాణం సుబ్రహ్మణ్య శర్మ, ఆదివిష్ణు ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని కుమారి చలికొండ నరస్వతిరావు నిర్వహించారు.

అయితే ఒక గమ్యం లేని యీ తాత్కాలిక ధార్మిక చింతన ఎంతకాంచో యిలాగే ఉంటుందని అనుకోలేదని యిందులో నుండి వివిధ ఆలోచనల సమన్వయ స్వరూపంగా మరో సమగ్ర తాత్విక సిద్ధాంత స్వరూపం రూపొందించవచ్చు అని ఆశించారు.

సాయంత్రం శ్రీ తుమ్మల వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశంలో స్వగృహాలు లేని రచయితలకు వారివారి స్వగ్రామాలలో యిండ్ల స్థలాలు మంజూరు చేసి గృహనిర్మాణానికి వడ్డీలేకుండా దీర్ఘకాల వాయిదాల మీద రీర్చు పద్ధతిలో అప్పులు మంజూరు చేయాలని విజయవాడ పట్టణంలో స్వంత గృహాలు లేని రచయితలకు 'రైటర్సు కాలని ఏర్పాటు చేసి 'రెంట్ పర్చేజ్' పద్ధతి మీద యిండ్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఇటీవల తెలుగు సాహిత్యంలో క్రెయిం, సెక్సు సాహిత్య రూపాలలో క్లీన, క్షుద్ర సాహిత్యం వ్యాపిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తూ దాన్ని నిరసిస్తూ మహాసభ వారు మరోతీర్మానం చేశారు. మహాసభ ప్రతినిధి అయిన శ్రీ కె. హనుమంతరావు కుమారుడు హిరేన్ బాబు ప్రమాదవశాత్తు కృష్ణానదిలో పడి మరణించినందుకు సానుభూతి ప్రకటించారు.

తృతీయ మహాసభ జరపటానికి శ్రీ పెద్ది శోల్లు సుబ్బరామయ్య కన్వీనరుగా శ్రీయుతులు తుమ్మల వెంకట్రామయ్య, కె. వీరభద్రశాస్త్రి అక్కల బాబూరావు సోమంచి రామం, స్వర్ణ రాజ హనుమంతరావు, ఏ. విశ్వేశ్వరరావుగార్లతో కూడిన సన్నాహ సంఘం ఏర్పాటు చేశారు. శ్రీ కె. వీరభద్రశాస్త్రి సంఘ సమర్పణ చేశారు.

కేంద్ర విద్యామంత్రికి సెకండరీ టీచర్ల విజ్ఞప్తి పత్రం

న్యూఢిల్లీ, మార్చి 11:—అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య ప్రతినిధ్య మొకటి, అధ్యక్షులు శ్రీ ఎస్. లాల్ నాయకత్వాన నేటి సాయంకాలం కేంద్ర విద్యామంత్రిని కల్సుకుని వారి కోర్కెలు గల విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఈ కోర్కెలలో కొఠారీ సంఘం సిఫార్సు చేసిన స్కేళ్లు అమలు చేయాలి అన్న కోరిక జీవన వ్యయ సూచికతో సమానంగా కేంద్ర డి. ఏ. యివ్వాలన్న కోరిక మున్నగునవిఉన్నాయి.

కేంద్ర విద్యామంత్రి కనీసం 10 శాతమైనా కేంద్ర రెవిన్యూలో నుంచి రాష్ట్ర విద్యకు సబ్సిడీగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

మా ంఫీర్ కు శ్రీ రఘురామయ్య వయసం

న్యూఢిల్లీ, మార్చి 11:—పెట్రోలియం రసాయనిక ద్రవ్యాల శాఖలో సహాయ మంత్రి శ్రీ కె. రఘురామయ్య బుధవారం నాడు మాంఫీర్ వెళ్తారు. వారు అక్కడ గంగా జలాల్లో తైలంవంటి ద్రవ పదార్థ కాలుష్యం గురించి, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తారు.

ఆయన బీహార్ ముఖ్యమంత్రితోను ఇతర అధికారులతోను పాట్నాలో చర్చలు జరుపుతారు.

త్రివేండ్రం దగ్గరలో పోలీసు కాల్పులు

ఒకవ్యక్తి మృతి : ముగ్గురికి గాయాలు

త్రివేండ్రం, మార్చి 11 :

త్రివేండ్రంకు దక్షిణంగా 8 మైళ్ళ దూరంలోవున్న విఘింజం అనే కోస్తా గ్రామంలో సంఘర్షణకు తలపడిన రెండు వర్గాలకు చెందిన జాలర్లను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించాడు, మరి ముగ్గురు గాయపడ్డారు.

ఈ జాలరులు గృహదహనాలు, రాళ్లు రువ్వే సంఘటనలకు తలపడినట్లు తెలుస్తున్నది.

నలుగురు వ్యక్తులను గాయాలతో త్రివేండ్రం జనరల్ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. వీరిలో ఒకరు మరణించారు.

అల్లర్లను గురించిన వార్త అందగానే జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ అదనపు బలాలతో పూవర్‌నుంచి అక్కడకు వెళ్లారు. లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగం విఫలమైన తర్వాత పోలీసులు కాల్పులు జరిపారు. అర్ధరాత్రికి పరిస్థితి ఉద్రిక్తంగా వున్నట్లు తెలియవచ్చింది. మలబార్ ప్రత్యేక పోలీసు దళాన్ని కూడా తరలించారు.

గుంపు రాళ్లురువ్విన సంఘటనలో పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గాయపడ్డాడు.

చిట్ ఫండ్‌ల అక్రమాల నివారణ

తగుచర్యకు ప్రభుత్వం ఆలోచన: లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11: చిట్ ఫండు సంస్థలు చేస్తున్న అక్రమాలపట్ల లోక సభలో నేడు పలువురు సభ్యులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. అక్రమాలను నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొన్నదని వారు అడిగారు.

ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. పి. సింగ్ జవాబిస్తూ ప్రభుత్వం తగు చర్యలుతీసుకోవాలని భావిస్తున్నదని, అయితే ఆ చర్య ఏదో చెప్పడానికి యిది సమయం కాదనిఅన్నారు.

చిట్‌ఫండుల నేరాల విషయంలో క్రిమినల్ శాసనాలను ఉపయోగించకూడదా అని శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా అడిగారు.

—o:o—

బొగ్గు గని కార్మికుల దొమ్మీ

ఇరువురి మృతి

వంద్రాపూర్, మార్చి 11:—మహారాష్ట్రలోని బల్లార్‌పూర్ బొగ్గుగనిలో రెండు కార్మిక వర్గాలమధ్య నిన్న కొట్లాటజరిగిన ఫలితంగా 42 మంది గాయపడ్డారు. వారిలో యిద్దరు ఆసుపత్రిలో మరణించారు.

ఈ సందర్భంలో పోలీసులు 35 మందిని అరెస్టు చేసినారు. తర్వాత మరో 7 గుర్తి అరెస్టు చేశారు.

రెండు గంటల పేపు దొమ్మి సాగింది. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసు నిర్బంధంపై భారత్ నిరసన: చైనా తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 11 : న్యూఢిల్లీలోని చైనీస్ రాయబార కార్యాలయంవారు గత వారంలో భారతీయ పోలీసు కానిస్టేబుల్‌ను న్యాయవిరుద్ధంగా నిర్బంధించినందుకు భారత్ తెలిపిన నిరసనను తాము తిరస్కరించినట్లు చైనా నేడు ప్రకటించింది.

భారత్ పంపిన నిరసన లేఖ వాస్తవాలను మరుగుపరచడానికి జరిగిన ప్రయత్నమని పెకింగ్ రేడియో పేర్కొన్నది. ఈ తీవ్రమైన సంఘటనకు తిరుగులేని బాధ్యత భారత్‌దేనని రేడియో తెలిపింది.

తప్పును తమమీద త్రోయడానికి భారత్ ప్రయత్నిస్తోందని, చైనా ఆరోపించింది. భారతీయ పోలీసు నిర్బంధాన్ని, "చైనా రాయబార కార్యాలయంలోకి అక్రమ ప్రవేశంగా, దవుత్య హక్కుల ఉల్లంఘనగా" చైనా పేర్కొన్నది.

చైనాప్రభుత్వం పెకింగ్‌లోని భారత రాయబార కార్యాలయానికి ఒక నిరసన లేఖను అందజేస్తూ భారతప్రభుత్వానికి తీవ్ర నిరసన తెలియజేసింది. ప్రస్తుత వ్యవహారాన్ని భారత్ ప్రభుత్వం వెంటనే చూడాలని అందులో కోరింది.

ఉదజని టాంక్ ప్రేలి ముగ్గురు మృతి

దక్షిణ కలకత్తా శివార్లలో

కలకత్తా, మార్చి 11:—కలకత్తా దక్షిణ శివార్లలో బెహాలా ఆనేచోట ఒక హైడ్రోజన్ సోరేజీ టాంక్ ప్రేలి ముగ్గురు మరణించారు. 9 మంది గాయపడ్డారు. ఈ టాంక్ శుభ్రం చేస్తూ ఉండగా యీ ప్రమాదం జరిగింది.

—o:o—

పంజాబ్ అసెంబ్లీ ప్రోరోగ్ చేయాలి

చండీఘర్, మార్చి 11: మార్చి 7 వ తేదీన సభాపతిచే రెండు నెలలపాటు వాయిదా వేయబడిన విధాన సభను ప్రోరోగ్ చేయవలసిందిగా గవర్నర్ డాక్టర్ డి. సి. పావతెకు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్ గిల్ సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీ గిల్, శ్రీ పావతేలు నేడు ఢిల్లీపూర్ వెళ్లారు. రేపు ఇక్కడకు తిరిగి వస్తారు.

—o:o—

జిల్లార్షా రైల్వే యార్డులో కాల్పులు

ఒకని మృతి

నాగపూర్, మార్చి 11: బల్లార్షా రైల్వే యార్డ్‌లో నిన్న రైల్వే భద్రతా దళానికి చెందిన సైనికుడు ఒకడు తుపాకీ పేల్చగా ఒక వ్యక్తి మరణించాడు. 8 మంది వ్యాగన్ లూటీదార్లు సైనికులను ఎదుర్కొన్న ఫలితంగా యీ సంఘటన జరిగింది.

సహకార సంస్థలలో డబ్బు దుర్వినియోగం

రాష్ట్ర శాస సభలో సభ్యుల విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12: రైతులు సులభంగాను, ఏకాలంలోనూ పంపతి పొందడానికి వీలుగా పరపతి ప్యాను పుస్తకాలను రైతులకు అందచేసే పథకం సత్వరం రాష్ట్రమంతటా ప్రవేశపెట్టవలసినదని నేడు శాసనసభలో అన్నిపక్షాల సభ్యులు ప్రభుత్వానికి గట్టిగా విజ్ఞప్తి చేశారు.

నేడు సహకారశాఖ పద్దుపై చర్చలో పాల్గొంటూ, ఉత్పత్తి పెంచడానికి అవసరమయ్యే పరపతిని పొందడానికి సన్నకారురైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని సభ్యులు చెప్పారు.

సహకార పరపతి సంఘాలనుంచిగానీ, సహకార బ్యాంకులనుంచిగానీ రైతులకు న్యాయంగా ఆర్థిక సహాయం జరగడం లేదని వారు విమర్శిస్తూ, ఈ ఆర్థిక సహాయం ఆ యా సంస్థలలో గుత్తాధిపత్యాన్ని చెలాయించే వలుకు బడిగల పెద్దల బంధువులకు, మిత్రులకు, అభిమానులకు మాత్రమే దక్కుతున్నదని ఇరువర్గాల సభ్యులు విమర్శించారు.

"ప్రజలను విస్మరించి, పెత్తనాలు చెలాయిస్తున్న పీడపురుగులను ఈ సంస్థలనుంచి తరిమి వేయండి" అని కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. సి. వెంకన్న అర్థించారు.

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ బి. రత్నసభాపతి సహకార సంఘాలలో, ముఖ్యంగా కడప సహకార మార్కెటింగ్ సంఘంలో జరుగుతున్న అక్రమాలు వర్ణనాతీతమని అన్నారు. నిధులు విచ్చలవిడిగా దుర్వినియోగం అవుతున్నాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఎరువుల పంపిణీ చూచినా కూడా అధ్వాన్నంగా ఉన్నదన్నారు. నిజాయితీ అణుమాత్రమైనా లేకుండా పోవడం జరిగినా ప్రభుత్వం ఉదాసీనతతో వ్యవహరించడం సమర్థనీయం కాదన్నారు. ఈ సంఘాలకు చేరాయించే డబ్బు సద్వినియోగంగా ఖర్చుగావాలని ప్రభుత్వం ఖచ్చితమైన ఉత్తర్వులు ఇవ్వాలని శ్రీ రత్నసభాపతి కోరారు.

సహకార ఉద్యమంలోని పనిచేస్తున్న తీరునుకూడా సరిగా దుర్వ్యయమవుతూ, శ్రీ రత్నసభాపతి ప్రస్తావించారు. బియ్యం మిల్లులలో పరుబట్టే ధాన్యం నుంచి 70 శాతం బియ్యం వస్తాయంటే, సహకారరంగంలో ప్రభుత్వ పెట్టుబడితో నెలకొల్పిన మిల్లులలో ఎక్కడ మాచినా కూడా 56 శాతానికిమించి బియ్యం రాకపోవడంవలన ఎంతఆదాయం నష్టం అవుతున్నదో గమనించవచ్చునని అన్నారు. ఇలా జరుగుతుండడానికి ప్రభుత్వం ఆ యా మిల్లులపట్ల శ్రద్ధచూపకపోవడంవలననేగదా అని ఆయన అడిగారు. పనికిరాని, పాతయంత్రాలవలన నష్టకరమైన నిజాయితీగలిగిన అజమాయిషీ కొరవడుతున్నందున ఈ మిల్లులలో బియ్యం నష్టం జరుగుతున్నదని ఆయన స్పష్టంచేశారు.

శ్రీ పి. నరసారెడ్డి (కాంగ్రెసు) పనిలో చిన్న చిన్న లోపాలు ఉన్నప్పటికీ, సహకార మార్కెటింగ్ సంఘాలు ప్రభుత్వ ప్రోత్సాహంగా అభివృద్ధి చెందాలని చెప్పారు.

రైతులకు తమ పంటపొలాన్ని తేలికగా అమ్ముకొనుటలేగ పొలాలు ఎక్కువ చేజారడం [illegible]

అణ్వస్త్రవ్యాప్తి నిరోధ కిరష్యా అమెరికాలకొత్త ముసాయిదా

జెనీవా, మార్చి 11:

అణ్వస్త్రవ్యాప్తి నిరోధానికి ఉద్దేశించిన కొత్త ముసాయిదా ఒప్పందాన్ని రష్యా, అమెరికాలు నేడు ప్రతిపాదించినవి.

17 రాజ్యాల జెనీవా నిరాయుధీకరణ సమావేశ ప్రత్యేక సమావేశం ముందు ప్రవేశపెట్టబడిన ఈ సోవియట్ అమెరికన్ ముసాయిదాలో పెద్ద మార్పులు ఏవీ సూచించబడలేదు కాని, అణ్వస్త్ర నిరాయుధీకరణకు మరింతగా చర్యలు తీసుకోవలసిన ఆగత్యాన్ని గురించి ప్రస్తావించింది.

రుమేనియా ప్రతినిధి నికొలయ్ బికొ ఇక్కడ ఏబంధ దేశాల కోర్కెలను సంతృప్తిపరచే విధంగా కొన్ని సవరణలు ప్రతిపాదించారు కాని, బ్రిటన్ అమెరికా, సోవియట్ యూనియన్‌లు ఆమోదించే అవకాశం అంతగా కనబడడం లేదని పరిశీలకులు అన్నారు. తమ మధ్య విభేదాలు ఉన్నప్పటికీ, రుమేనియా, రష్యా ప్రతినిధులు నేడు సమావేశానికి ముందు పరస్పరం సంభాషించారు.

రష్యా, అమెరికాలే ఆమోదించబడిన నాలుగు సవరణలు ఇవి- [illegible] అణ్వస్త్ర [illegible] కూడా [illegible] లక్ష్య స్టేట్‌మెంట్ ప్రతిపాదన, ఒప్పందంపై సంతకాలు చేసిన సమవాలే సభ్యులు కోరిన పక్షంలో ఒప్పందం ప్రగతిని గురించి చర్చించేందుకు అయిదేండ్ల కొకసారి మహాసభలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన, ఆయుధ పోటీ నిలుపుదలకు సంప్రదింపులుమీద అన్న వ్యాసంలో "సత్వరంగా" అన్న పదం చేర్చడం, ఇతర నిరాయుధీకరణ చర్యల పైపు ప్రగతిని గురించిన చర్చలు సమాంతరంగా అవసరమనూ సంబంధిత మహాసభలో ఒప్పందంప్రయోజనాలను గురించి చర్చించాలన్న బ్రిటిష్ప్రతిపాదన, ఒప్పందంపై సంతకం చేసిన ఇతర దేశాలపై అణ్వస్త్రాలు వినియోగించబోమని అణ్వస్త్ర దేశాలు పోలీ ఇవ్వాలని రుమేనియా కోరింది. అణ్వస్త్ర రహిత దేశాల భూభాగాల్లో ఏదేశ స్థావరాలు నెలకొల్పడం ద్వారా అణ్వస్త్ర దేశాలు అణ్వస్త్ర రహిత దేశాలు తోడ్పడే పద్ధతిని కూడా నిషేధించాలని రుమేనియా ప్రతిపాదించారు. కాని అయినంటికి ప్రతిపాదన అంతిమస్థితిలో సభ్యులకు దారి తీయగలదని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

బీహార్ అసెంబ్లీ 13న సమావేశం

పాట్నా, మార్చి 11 : బిహార్ సంఘటనలు ప్రభుత్వ పతనంతో ప్రోరోగ్ అయిన బీహార్ శాసనసభ మార్చి 13వ తేదీన సమావేశం అవుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ బిన్దేశ్వరి ప్రసాద్‌మండల్ 13వ తేదీన ప్రారంభ సమావేశాలలో బడ్జెట్ అంచనాలు ప్రతిపాదిస్తారు.

—o:o—

రొడీషియాలో రేగ రెంపూ యత్నం

లండన్, మార్చి 11: రొడీషియాకు లండ్, రేడియో, ఆకాశవాణి మాధ్యమం ద్వారా బహిష్కరించడం ద్వారా నిరాశగా చేయాలని ప్రతిపాదనను కామన్వెల్త్ అంశాల సంఘం యీ వారం పరిశీలనకు వస్తుంది. ఇయాన్ స్మిత్ ప్రభుత్వం ఆఫ్రికా స్వాతంత్ర్య యోధులను తరిమివేయడంపై నుంచి కలిగిన విభాగాన్ని అరికట్టడానికి నిరసన తెలియచేయాలని ఎక్కువ మంది కోరుతున్నారు.

తలనొప్పి?

అవేదన్

తీసుకొని చిటికిలో పోగొట్టండి



ఆశ్చర్యకరమైన "ఎవెడ్" రల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ యితర శరీర నొప్పులను త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

SQUIBB SARABHAI CHEMICALS

® ఎ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి లిసెన్స్ క్రింద భారతదేశపు విక్రయం. దీని తయారు ఉపయోగదారులు శరణదండ్ ప్రేంచండ్ ప్రయివేట్ లిమిటెడ్.

విషయం తెలియని ఉద్యోగుల ప్రకటనలు

ముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12 : ప్రభుత్వ విధానం ఖచ్చితంగా తెలియనప్పుడుగాని, అనవసరంగాని ఆ విధానాలకు సంబంధించిన ప్రకటనలు ప్రభుత్వోద్యోగులు చేయడం అంత మంచిదికాదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

పంచదారపై కంట్రోళ్లను పూర్తిగా ఎత్తివేయమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా ఒత్తిడి తెస్తోందని, నిజాం షుగర్ ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ టి. వి. ఎస్. మణి చేసిన పత్రికా ప్రకటనను, పంచదారపై పాక్షిక కంట్రోల్‌ను ప్రభుత్వం అంగీకరించిందని పొర పడినట్లు ఆర్థిక మంత్రి శ్రీ వి. బి. రాజు శాసనసభలో చేసిన ప్రకటనలో ప్రభుత్వ విధానాన్ని ఏది ప్రతిబింబిస్తున్నదని శ్రీ సన్న వేరయ్య ప్రశ్నించారు. ఒక పైపు శాసనసభ సమావేశమవుతుండగా అధికారులు ఇలాంటి ప్రకటనలు చేయవచ్చా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ వి.బి. రాజు సమాధానం చెబుతూ, పొర పరపరాం పద్దుపై చర్చకు తాను ఇచ్చే సమాధానంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తానని చెప్పి ఇచ్చారు.

అయితే అధికారులు ప్రభుత్వ విధానాలు ఈ విధంగా ప్రకటించవచ్చా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కె. గోవిందరావు ప్రశ్నించారు. చక్కెరపై కంట్రోళ్లను రద్దుచేసే విషయంలో కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం పత్రికలలోనున్న విషయం వాస్తవమేనా అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు.

గంటల పంచాంగం

శ్రీ వ్లవంగనామ సం. ఫాల్గుణ శు. చతుర్దశి 1968 సం. మార్చి 13 బుధవారం. బుధ: చతుర్దశి రా. 2.45, మఘ సా. 6.55, వర్జ్యం: ఉ. 7.25 మొదలు 8.57 వరకు, రా. 2.25 మొదలు 3.55 వరకు.

1968 సం. మార్చి 14 గురువారం గురు: పూర్ణిమ: రా. 12.22, పుల్ల: సా. 5.24, వర్జ్యం: రా. 12.2, మొదలు 1.30 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియవుఁ దన మనంబునకుఁ గా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములు కేల్కన్.
(మహాభారతము.)

శ్రీ వ్లవంగనామ సం. ఫాల్గుణ శు. చతుర్దశి
బుధవారం

అగ్ర రాజ్యాల వాగ్దానం

—:o:—

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం వ్యవహారం ఊరికే సాగిపోతోంది. ఆ దర్పలకు, మంత్రాలకు, వత్తిడులకు అంతు కనిపించడంలేదు. శాంతిప్రయోజనాల కోసం అణుద్రవ్యం ప్రేలుళ్ళ విషయం ఒక సమస్య అయిపోయింది. అణువిజ్ఞాన రహస్యాలు తెలియజెప్పడం ఇంకో సమస్య అయిపోయింది. అణ్వస్త్రాలు తాము చేసుకోగలశక్తి ఉండీ, ఆ పనినుంచి "నన్యాయం" వుచ్చుకోవలసిఉన్న రాజ్యాలకు రక్షణ చేకూర్చడం విషయం ఇంకో సమస్య అయిపోయింది. ఇట్లా ఈ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంలో ఒక్క అడుగు ముందుకు వేస్తే, ఒక లక్ష ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి.

ఈపరిస్థితిలో ఇప్పట తక్కిన విషయాల సంగతి ఎట్లాఉన్నా, అణ్వస్త్ర రహిత రాజ్యాలకు రక్షణకు సంబంధించిన సూత్రాలను కల్పించడం ప్రధాన విషయం అయిపోయింది. అసలు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధాన్ని గురించిన ముసాయిదా ఒప్పందాన్ని సిద్ధం చేసినప్పుడే రష్యా, అమెరికాలు ఇందుకు సంబంధించిన అంశాలను అందులో చేర్చి ఉన్నట్లయితే, ఆ రక్షణలపై దర్పకు అది ప్రాతిపదికగా ఉండేది. ఆ పని అట్లా కాకపోయినా, ఇప్పుడు ఇంకో విధంగా చేశారు. భద్రతా మండలి ద్వారా అణ్వస్త్ర రహిత రాజ్యాలకు రక్షణకు సంబంధించిన హామీలు ఇవ్వడానికి బ్రిటన్, అమెరికా, రష్యాల ప్రభుత్వాల వారు సంకల్పించారు.

అయితే ఈ పథకం కూడా విమర్శకు గురి అవుతున్నది. భద్రతా మండలి నెత్తిమీది ఇటువంటి భారాన్ని పెట్టడం చిక్కులకు దారి తీస్తుంది. ఆ మండలిలో ఏమి నిర్ణయాలు జరగాలన్నా, ఐదు అగ్ర రాజ్యాలు ఆమోదించాలి. మరి ఫ్రాన్స్ ఈ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ వ్యవహారం జోలికే రావడంలేదు. దూరంగా ఉంటున్నది. ఇక చైనా ఉన్నదంటే, ఆ దేశానికి అగ్రరాజ్యాల మాటను పట్టించుకోనే లక్షణం గాని, సమితిని, శాంతి సంస్థలను గణించే పద్ధతిగాని లేవు. ఇట్లా అణ్వస్త్రాలు ఉన్న రెండు రాజ్యాలు ఈ ఒప్పందానికి దూరంగా ఉంటున్నాయి.

అదీగాక, భద్రతామండలి అనగానే "వీటో" అన్నది ఒకటి అద్భుత ఉన్నదన్న విషయాన్ని మరిచిపోరాదు. ఎవరన్నా ఒక దేశంమీదకు దురాక్రమణకు దిగినప్పుడు భద్రతామండలి వెంటనే చర్య తీసుకోగల స్థితి గూడా అద్భుత లేదు. అసలు దురాక్రమణ అంటే ఏమిటన్న చర్చగూడా ఇంతవరకు తేలియలేదు. సమితిలో ఈ 'మాట'ను నిర్వచించడం చర్చలు జరిగి జరిగి ప్రపంచానికే విసుగుపుట్టి ఉన్న విషయాన్ని ఇప్పట విస్మరించకూడదు. మరి ఆ దురాక్రమణ అంటే ఏమిటో తేల్చినప్పుడు కదా, భద్రతామండలి ఈ రక్షణలను పట్టించగలగడం ఉండేది?

అణ్వస్త్రాలుఉన్న రాజ్యాలు ఉన్నాయంటే, ఆ రాజ్యాలు తమ ఆ ఆయుధాలను సమిలి పరం చెయ్యడం లేదు; చెయ్యవు. అందువల్ల ఒక దేశాన్ని సంరక్షించడానికి, ఆ దేశాలు ముందుకు రావాలి అంటే, అణ్వస్త్రాలతో ఇతర దేశాలకు సంరక్షణ చేకూర్చాలి అంటే, రెండురకాల ఏర్పాట్లు ఉండవలసి ఉంటాయి. 1. అణ్వస్త్రాలు ఉన్న రాజ్యాలతో ఈ అణ్వస్త్రాలు లేని రాజ్యాలు రక్షణసంబంధమైన ఒప్పందాలు చేసుకోవడం; ఇప్పుడు నాటో మొదలైన సైనిక మండలాలలో ఉన్న రాజ్యాలకు ఈ పద్ధతి అస్వస్థిస్తుంది. 2. ఇట్లా ఏర్పాట్లు లేని జోట్ల అనగా తటస్థ రాజ్యాలకు సంబంధించి సంతవరకు, ఈరక్షణలు అమలులోనికి రావాలంటే, ఆ దేశాల పార్లమెంటులు ఆమోదించవలసిఉంటుంది. రష్యా విషయం అవతల పెట్టినా, ఈ పద్ధతి అమెరికాకు విధి. అమెరికా భద్రతకు దెబ్బ తగిలితేతప్ప, ఆ ఆయుధాలను అమెరికా బయటికి తీసేందుకు లేదు. తీయాలి అంటే అమెరికా సెనేట్ ఆమోదించాలి. ఇవి అన్నీ వెంట వెంటనే జరిగే పనులు కావు.

రష్యా ఉన్నదంటే, ఆ దేశానికి చైనా మొదలైన దేశాలతో పరస్పర రక్షణ ఒప్పందాలు ఉన్నాయి. చైనాకు ప్రమాదం వాటిల్లితే రష్యా ఆ దేశానికి సహాయం చెయ్యవలసిన పరిస్థితి ఉంది. అందువల్ల చైనా ఏ దేశాన్నైనా ఏమన్నా చేస్తే, రష్యా ప్రత్యక్షంగా వచ్చి ఏమి చెయ్యడానికి ఇప్పటలేదు. ఇక ప్రజాస్వామ్య దేశాలు ఉన్నాయంటే వానిసద్ధతి అదోరకంగా ఉండటం చరిత్రలో ప్రసిద్ధంగానిపిస్తూనే ఉంది. ఆక్సాయిచిన్ వ్యవహారం తగాదాగా చైనా భారతదేశాల మధ్య పరిణమించినప్పుడు అమెరికా విదేశాంగశాఖ కూడా, భారత దేశాన్ని సమర్థించడానికి మీనమేషాలు లెక్కపెట్టింది.

కాబట్టి ఇప్పట ఇన్ని విషయాలుఉన్నాయి. ఇన్నిరకాలుగా వ్యవహారం ఉన్నప్పుడు, అగ్ర రాజ్యాలు మూడు కలిసి ఇస్తున్న హామీలు ఎంతవరకు అణ్వస్త్ర రహిత రాజ్యాలకు ధైర్యాన్ని చేకూర్చగలుగుతాయో ఆ అగ్రరాజ్యాలు గ్రహించవలసిన అవసరం ఉంది.

—:o:—

బాట్మండు, మార్చి 12 : అమెరికా, సోవియెట్ యూనియన్‌లు సంయుక్తంగా ప్రతిపాదించిన అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ముసాయిదాను సమితి సర్వ ప్రతినిధి సభ వచ్చే సమావేశంలో నేపాల్ బలపరచగలదని, నేపాల్ విదేశాంగమంత్రిత్వశాఖ వర్గాలవారు తెలియజేశారు.

మారిషస్‌కు రాష్ట్రపతి ప్రధానిశుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 12 : మారిషస్ స్వాతంత్ర్యం సంపాదించుకున్న సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుస్సేన్, మారిషస్ గవర్నర్ జనరల్‌కు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మారిషస్ ప్రధానికి శుభాకాంక్షల సందేశాలు పంపారు.

ఉభయదేశాలమధ్య ప్రస్తుతం వున్న సన్నిహిత, స్నేహసంబంధాలు దృఢతరం కాగలవని విశ్వసిస్తున్నామని, మారిషస్ ప్రజల సుఖసంతోషాలతో జనించగలరని ఆకాంక్షిస్తున్నామని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మారిషస్ ప్రధానికి సందేశమిస్తూ, భారతప్రభుత్వం తరపున, ప్రజల తరపున శుభాకాంక్షలు అందజేస్తున్నామని తెలియజేశారు. స్వయంగా ఈ స్వాతంత్ర్యోత్సవానికి హాజరవుదామనుకున్నామని, అది వీలుపడనందుకు విచారిస్తున్నామనీ ఆమె అన్నారు.

మారిషస్‌కు భారత్ సయోగం

మార్చి 12వ తేదీన (నేడు) ప్రారంభమవుతున్న మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవాలలో రత ప్రతినిధిగా పాల్గొనేందుకు విదేశ వ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ నిన్న ఉదయం మారిషస్‌కు వెళ్ళారు.

శ్రీ భగత్ ఆ తర్వాత నైరోబి వెళ్లి, బ్రిటిష్ పాస్‌పోర్టుగల కెన్యారతీయుల సమస్యపై కెన్యా ప్రభుత్వంతో చర్చలు జరుపుతారు. మార్చి 18న ఆయన న్యూఢిల్లీ తిరిగి వస్తారు.

మారిషస్, బ్రిటన్ రక్షణ ఒప్పందం

లండన్, మార్చి 12 : హిందూమహాసముద్రంలోని మారిషస్‌దీవులకు స్వాతంత్ర్యం వచ్చినసందర్భంగా నేడు మారిషస్‌కు, బ్రిటన్‌కు మధ్య పరస్పరరక్షణ ఒప్పందంపై మారిషస్ సంతకాలు చేసిందని కామన్వెల్త్ కార్యాలయం ప్రకటించింది.

ఉభయ దేశాలలో ఏ ఒకదానికి వైదేశిక ప్రమాదం ఏర్పడినా సమిష్టిగా సంప్రదించడానికి, అంతరంగికంగా వచ్చే ప్రమాదాన్ని మారిషస్ ఎదుర్కొనగల విధంగా బ్రిటన్ సహాయపడడానికి ఈ ఒప్పందం ద్వారా వీలు కలుగుతుంది. ఈ ఒప్పందం ఆరు సంవత్సరాపాటు అమలులో వుంటుంది.

మారిషస్ పోలీసులు, భద్రతా దళాలకు శిక్షణ, పరికరాలు లభించజేయడంలో బ్రిటన్ సహాయానికి కూడా ఈ ఒప్పందం వీలు కల్పిస్తున్నది.

—:o:—

విషవాయువుకు ఇద్దరి బలి

హుగ్లీ జిల్లా సింగూర్‌లో దుస్సంఘటన

కలకత్తా, మార్చి 12—హుగ్లీ జిల్లా సింగూర్‌లోని శీతల కేంద్రంనుంచి అమ్మోనియా వాయువు బయల్వెడలిన ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరొక ఆరుగురిని ఆసుపత్రిలో చేర్చారు. మొన్న తెల్లవారుజామున ఈ దుస్సంఘటన జరిగింది.

అగ్ని ప్రమాదంవల్ల సంభవించిన తీవ్రమైన వేడిమి ఫలితంగా అమ్మోనియా వాయువు గొట్టం బద్దలైందని పోలీసులు చెప్పారు. మరణించిన వారిలో ఒక వ్యక్తి ఆసుపత్రిలో చేర్చాక మృతి చెందగా, మరొకరు గోదాములో చనిపోయి వుండడం కనుగొనబడింది.

33 గంటలపాటు తీవ్రకృషి జరిపిన అనంతరం మంటలను అదుపుచేయటం సాధ్యపడిందని అగ్నిమాపక దళవారు చెప్పారు. ఈ అగ్ని ప్రమాదం ఫలితంగా కేంద్రంలో నిల్వచేసిన సుమారు 60 వేల స్టింటాల్స్ బంగాళా దుంపలు నాశనమైనవని, ఆ బంగాళా దుంపలు అక్కడ నిల్వచేసిన రైతులకు సహాయం చేయాలని పేర్కొంటూ, హుగ్లీ జిల్లా కృషక్ పంచాయితీ తరపున రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర్‌కు ఒక వినతి పత్రం సమర్పించబడింది.

—:o:—

డి.ఎం.కె మంత్రులకు నల్లజెండాల స్వాగతం

రామనాడ్ జిల్లాలో సంఘటన

మధురై, మార్చి 12—రామ్‌నాడ్ జిల్లాకు చెందిన కరియపట్టి, అరుప్పుకోట్టైలలో ఇద్దరు రాష్ట్ర మంత్రుల ఎదుట నిన్న నల్లజెండాల ప్రదర్శన జరిగింది

రాష్ట్ర న్యాయశాఖా మంత్రి శ్రీ మాధవన్, వ్యవసాయ మంత్రి శ్రీ గోవిందస్వామి కూర్చుని వున్న కారు కరియపట్టిగుండా పోతుండగా డీసెన్ కాంగ్రెస్‌కు చెందిన అయిదుగురు కార్యకర్తలు నల్లజెండాలు చూపించారు. అరుప్పకుట్టైలో 25 మంది వ్యక్తులు నల్లజెండాలు ప్రదర్శించారు.

వ్యవసాయిక ఆదాయపు పన్ను తగ్గించాలని రూపాయికి పడి బియ్యం పథకం ఈ ప్రాంతాలకు కూడా విస్తరింప జేయాలని వారు కోరారు.

—:o:—

నాగర్‌కోయిల్, మార్చి 12—భారతీయ భాషలన్నింటికీ సమాన హోదా వుండాలని, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కామరాజ మొన్న ఇక్కడ అన్నారు.

కన్యాకుమారి జిల్లా విద్యార్థి కాంగ్రెస్ మహా సభను మొన్న ప్రారంభిస్తూ, ఇటీవల భాషపై పార్లమెంటు ఆమోదించిన త్రిభాషా సూత్రం హిందీయేతర భాషా ప్రజలపై అదనపు భారం మోపిందని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్: ఒక పరిశీలన

ఫిబ్రవరి 29న కేంద్రబడ్జెట్‌ను ప్రతిపాదించినప్పుడు ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయికి భ్రాంతులు వదలిపోయినాయి. ఆ రోజున దేశంలో ఆయన అంతగా భ్రాంతులు వదిలిన మనిషిని ఇంకొకరిని చూడము. నిరుడు మే నెలలో శ్రీ దేశాయి లోటుదారీ ద్రవ్య వద్దతికి దిగేదిలేదని ప్రతిజ్ఞ పట్టినంతమని చేశారు. అప్పుడు నిజంగా, దేశంయొక్క ఆర్థిక పరిస్థితిపై ఆయనకు అటువంటి అదుపు వున్నదని అనుకున్నాము.

కాని ఆర్థిక సంబంధమైన పరిస్థితులు అన్యథా ప్రవర్తిల్లాయి. శ్రీ దేశాయి అనుకున్నతలంపు వద్దతిలో అవి మెసలలేదు. ఏదో కొంత మిగులు వుంటుందని అంచనా వేయగా, జరిగిన ఆర్థిక సంవత్సరం 226 కోట్ల రూపాయల లోటులో ముగింపుకు వచ్చింది. ఆ తర్వాత 10 నెలల్లో పరిస్థితి ఏమీ బాగుపడలేదు. ఇదే విచారకరం. ఇంతకంటే విచారకరమైన విషయం ఏమిటంటే, 1968—69సంవత్సరం కూడా, ఆర్థిక పరిస్థితులు ఇప్పటిలాగేవుంటే 290 కోట్ల రూపాయల లోటుతో ముగింపుకు వస్తుందన్న వద్దతి కన్పించడం.

శ్రీ దేశాయి ఈ వెనక అడుగు వెయ్యడాన్ని అంగీకరించారు. ఆ అంగీకారంలో ఆయన నిస్పృహను ప్రదర్శించలేదు. అసలు ఆ అంగీకరించడంలోనే ఆయనయొక్క ఆర్జవము, హేతు పద్ధతి కన్పించాయి. కొత్తపన్నులు వెయ్యకుండా వుండటం శ్రీ దేశాయికి సాధ్యంకాలేదు. ఆర్థికమంత్రి ఎవ్వరైనా ఆ పని చేయవలసిందే. ఇది కటినమైన సత్యం. అది అటువంటిది కనుకనే, శ్రీ దేశాయి ఈ వ్యవహారంలో కొంత జాగ్రత్తను, కొంతవరకు కనికర్యాన్ని గూడా ప్రదర్శించగల్గారు. బడ్జెట్‌లో ఆయన చేసిన పన్నుల ప్రతిపాదనలలో ఇది గోచరిస్తుంది.

వ్యక్తిగతమైన రాబడులమీద పన్నుల విషయంలో ఏదో రాహితి చూపించవచ్చును అనుకున్న ఆశ నిరాశ అయింది. రాబడి పన్నుమీద విధింపబడుతూవున్న ప్రత్యేక, సర్—చార్జిని శ్రీ దేశాయ్ నిజానికి సగానికిసగం తగ్గించవచ్చు. ఇదిచేస్తే ఆయనకు 8 కోట్ల రూపాయలు నష్టం వచ్చేది. అందువల్ల లాభం పొందే మధ్యతరగతి కుటుంబాలకు రెండు మొదలు పది రూపాయలదాకా కలిసివచ్చేది. కాని అది అట్లా జరగలేదు.

నిర్బంధ వార్షిక డిపాజిట్ స్కీమును ఎత్తివేయడానికి నిర్ణయించి, ఆయన మంచి పని చేశారు. అది ధైర్యంతోగూడిన పని కూడాను. మధ్యతరగతిలోనైతే అంతస్థువారికి ఈ స్కీము ఒక బాధగా తయారైంది. వారిలో పొదుపు చేయాలన్న ఉత్సాహాన్ని ఇది చంపుతూవచ్చింది. 1950—51 అనంతరం ప్రజల ఇర్పుల 9 రెట్లు పెరిగినా, చిన్నముత్తాల పొదుపువద్దతి ద్వారా లభ్యం అవుతున్న డబ్బు నాలుగురెట్లు మాత్రమే పెరిగింది. తనకాళ మీద తాను నిలబడాలన్న ప్రయత్నం చేస్తూవున్న దేశానికి ఇదిఇట్లా వుండటం శుభసూచకంకాదు. విదేశాల నుంచి లభించే సహాయాలలో రాజకీయాలు, వానితోపాటు చాంచల్యం అధికం అయిపోతున్నది. అందువల్ల దేశంలో పొదుపు పద్ధతులను పెంచడానికి చేయవలసిందంతా చేయడమే ఇప్పుడు పద్ధతి.

పోస్టలురేట్లను బాగా పెంచారు. సామాన్య జనాన్ని కష్టపెట్టేది ఇదే. కాని వస్తునిష్ఠంగా చూచినట్లయితే, ఈ పెంచినదెబ్బ ప్రధానంగా వ్యాపారసంస్థలకు, వాణిజ్య సంస్థలకు తగులుతుంది. పోస్టలు సర్వీసులను అధికంగా వినియోగించుకునేవి ఆ సంస్థలే. ఈ పోస్టల్ రేట్లు పెంచడంవల్ల మామూలు కుటుంబాల ఖర్చు సగటున నెలకు ఇంకా 50 పైసలు పెరుగుతుంది. ఇది పెద్ద కష్టమైన విషయం కాదు.

ఈ బడ్జెట్‌లో మిఠాయి దినుసులు, పొగాకు, రేడియో విడిసామానులు, ఎయిర్ కండిషనింగు యంత్రాల విడి సామానులు, రిఫ్రిజరేషన్ పరికరాలపై కొంచెం అలవికాని విధంగానే పన్నులు వడ్డించబడినాయి.

బడ్జెట్‌లో లోటును చూపించడం అంటే, ఆర్థికమంత్రి కత్తికి పదును పెడుతున్నట్లు అర్థం. ఈ విషయాన్ని శ్రీ దేశాయే పార్లమెంటుకు తెలియజేశారుగాని, అయితే తాను పెద్ద ఆపరేషను తలపెట్టలేదని అన్నారు. తాను ఇప్పుడు "ప్లాస్టిక్ సర్జరీ"ని మాత్రమే సంకల్పించానని చెప్పారు. ప్లాస్టిక్ సామాన్లు మీదగూడా బాగా పడ్డించి, మాట నిలబెట్టుకున్నారు.

చేతిలోంచి నాల్గు డబ్బులు వదలడం అంటే, ఎవరికైనా కష్టంగానే వుంటుంది. అందువల్ల పన్నులు ఎట్లావేసినా, వేనిమీద వేసినా, అవి కష్టంగా వున్నాయని, పరుషంగా వున్నాయని, విమర్శ వినవస్తూనే వుంటుంది.

శ్రీ దేశాయి—ఇంతకన్నా మంచి బడ్జెటు వేస్తారని అనుకున్నవారు— ఆయన ఇంతకన్నా పరుషమైన దానిని వెయ్యలేదని సంతోషించవలసి వుంది. బడ్జెట్‌కు ముందు, చాలా మంది ఇందులో పన్నులు చాలా భారీఎత్తున వుంటాయని అనుకున్నారు.

పన్నులు పెరగడము, ధరలు పెరగడము, ఆర్థికరంగంలో తిర్యగతియొక్క వికార లక్షణాలు ఈ రెండు వికారలక్షణాలను అట్లా హటాయించాలి అంటే, ఆర్థిక వ్యవస్థను— అది పడివున్న జంజాటంలోంచి, త్వరితగతిని బయటికి లాగాలి. ఇప్పుడు శ్రీ దేశాయి తమ ఈ బడ్జెట్‌లో అటు వ్యవసాయాన్ని, ఇటు పరిశ్రమలను ఉద్ధరించడానికి తలపెట్టిన పనులను అంతా మెచ్చుకొనవలసి వుంది.

కంపెనీల లాభంపై సర్‌టాక్సును 35 శాతంనుంచి 25 శాతానికి తగ్గించడం, ఈక్విటీ డివిడెండ్లవల్ల వచ్చే రాబడి మొత్తంలో సాలుకు రు. 500లదాకా రాబడిపన్ను లేకుండా చేయడం, మొదలైన పనులు పెట్టుబడి మార్కెట్టుకు ఉత్సాహాన్ని ఇస్తాయి. అయితే ఈ 500 రూపాయలు దాటిన ఏరకమైన డివిడెండు రాబడిమీదనైనా సర్‌చార్జిపన్ను వుంటుంది. ఆ పన్నుగూడా నిరుటి బడ్జెట్ కాలంనుంచి నడుతుంది.

ఇప్పుడు ఈ సౌకర్యం మొత్తం డివిడెండు రాబడితో నిమిత్తం లేకుండా మొదటి 500 రూపాయలకు విస్తరించబడుతున్నది.

ఈ రెండు పనులవలన దేశంలో పొదుపు అయిన డబ్బు పెట్టుబడి మార్కెట్టుకు ఎక్కేవీలు కల్గుతున్నది.

వ్యవసాయరంగానికి అవసరమైన పరికరాలను, ఉపకరణాలను సమకూర్చే పరిశ్రమలు వున్నాయంటే, వానికి మంచి రాహితీలుచూపించబడుతున్నాయి. ఇది ఒక్క పనిలో రెండు పనులు కలిసివస్తున్నవని. వ్యవసాయపు ఉత్పత్తులు పెరగడానికీ, ఎగుమతులు పెరగడానికి కూడా ఇది ఉద్దీపిస్తుంది.

పన్నులను ఎగవేసేవాళ్లకు శ్రీ దేశాయి శిక్ష సంకల్పించారు. ఇది ఒకరకంగా వట్టి అలంకారం వద్దతి సంకల్పం. ఎందుచేతనంటే, ఈ పన్నుబకాయిలను గురించి ఆర్థిక శాఖవారికి తెలియనిది ఏమీలేదు. ఎన్నో సంవత్సరాలుగా తెలుసు. నిజమైన దోషులను పట్టుకొని శిక్షించేందుకు అనువైన సమర్థయంత్రాంగం దేనినీ ఇంతవరకు రూపొందించడం జరుగలేదు. అటువంటి యంత్రాంగం రూపు కట్టకరంగా పని చేయగల్గుతుందేమో!

* * *

అణ్వస్త్ర వ్యాప్తినిరోధం సంధి మీద భారతదేశం చేత బలవంతంగా సంతకం చేయించడానికి అగ్రతర రాజ్యాలు ఒత్తిడి ఏమన్న చేస్తున్నాయా?

ఇటువంటి ఒత్తిడి అంటూ ఏదో ఒకటి వున్నట్లు సోవియట్ రష్యాకు చెందిన ఒకానొక సీనియర్ అధికారి అస్పష్టంగా బట్టబయలు అవుతున్నది. సాంకేతిక విజ్ఞాన రహస్యాలు, అణుశక్తి సాంకేతిక విజ్ఞాన వివరాలు—మొదలైన వానిలో సహాయం కావాలి అనుకుంటే ఈ రాజ్యాలు ఆలంధి మీద సంతకం పెట్టడమే మంచిదన్న అభిప్రాయాన్ని ఆ అధికారి వ్యక్తం చేశారు.

భారతదేశం గనుక ఈ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం సంధిపై సంతకం చేయనిక్షణంలో, అమెరికా, బ్రిటన్, రష్యా, అలాగే కెనడ వంటి దేశాల వలన సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన సహకారంగాని, పరికరాలు గాని అందకపోవచ్చునన్న సూచనలు ఇప్పుడే స్పష్టంగా కన్పిస్తున్నాయి.

అయితే ఇప్పుడు భారతదేశంతో వున్న ఒప్పందాలను కెనడా చింపి వేస్తుందా? అంటారు. అటువంటి దేమీ జరక్కపోవచ్చు. కాని ఇకముందు కెనడ మంచిగాని, ఇంకా ఇతరదేశాల సంచిగాని—వాళ్లు అణుశక్తి కార్యక్రమానికి సహాయాదిలాలు లభించకపోవచ్చు.

ఇటువంటి ఒత్తిడులకు భారతదేశం లొంగదని చెప్పడానికి ఇప్పుడు కొన్ని సూచనలు కన్పిస్తున్నాయి. ఈ సంధిని గురించి భారతదేశానికి కొన్ని భయాలు అనుమానాలు వున్నాయి. వానిని ఈ అగ్రతర రాజ్యాలు తొలగిస్తే తప్ప—భారతదేశం ఆ ఒప్పందంపై సంతకం చేయకపోవచ్చు నంటున్నారు.

ఈ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ సంధి ముసాయిదా విషయంలో ఇటువంటి సూచికలను చూపిస్తున్న దేశాలు ఇంకా వున్నాయి. బ్రాజిల్, స్వీడన్‌లు గూడా ఆ సంధిని ప్రతిఘటిస్తున్నాయి. అగ్రతర రాజ్యాలు వున్నాయంటే, ఆ రాజ్యాలు తమ అణ్వస్త్ర గోదాములను వదులుకోదలచడంలేదు. కాని తక్కిన ప్రపంచ అంత మీదపడి 'నిఘా'' చెయ్యాలని ఆలోచిస్తున్నాయి. అణ్వస్త్ర వ్యాప్తి జరక్కుండా చేయాలని చూస్తున్నాయి.

భారతదేశం ఈ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ సమాధానం మీద సంతకం పెట్టడానికి సంకోచిస్తూ వుండటం, పాశ్చాత్యరాజ్యాలవారికి ఎట్లాగో, రష్యాకూ అట్లాగే "కష్టమైన" కల్గిస్తున్నది. అందువల్ల మొదట్లో రష్యా కూడ పాశ్చాత్యదేశాల వారితో కలిపి భారతదేశాన్ని ఎత్తిడి చేసి, ఆ ఒప్పందం మీద సంతకం పెట్టేట్లు బలవంతం చేయడానికి దిగిన, ఖర్చుకు పడవలసిన అవసరం లేదని ఇక్కడి చాలామంది భావిస్తున్నారు. మరి భారతదేశం ఈ ఒప్పందం మీద సంతకం చేయకపోతే, అప్పుడు, తక్కిన ఆఫ్రికా, ఆసియా దేశాలను ఒక సూత్రానికి తీసుకురావడం కష్టం అయిపోతుందని ఆ రాజ్యాలు అనుకుంటూ వుండవచ్చు.

ఏనుగులు: గుదిబండలు

ప్రభుత్వరంగంలో పరిశ్రమల సంగతి ప్రధానమంత్రికి, ఆమె సహచరులకు పెద్ద బాధగా తయారైంది. ఆ ప్రభుత్వరంగంలో పెద్ద మొత్తపు పెట్టుబడులు ఇరుక్కుపోయాయి. వానివలన ప్రతిఫలం ఏమీ వెన్నుకోతగినట్లు రావడంలేదు. మరి కాంగ్రెస్ పార్టీ సంగతి చూస్తే, ఆ పార్టీలోని వామపక్షీయులు ఈ ప్రభుత్వరంగాన్ని ఇంకా విస్తరించవలె అని పట్టిడి చేస్తున్నారు. ప్రభుత్వ పరిశ్రమలలో లక్షలకు లక్షలు ఆ ప్రభుత్వరంగంలో పెట్టాలని, బ్యాంకులను జాతీయం చెయ్యాలని, పెద్ద ఫర్మ్‌లను గూడా తీసుకోవాలి అంటున్నారు. కాని శ్రీమతి గాంధి మాత్రం ముందు—ఈ ప్రభుత్వరంగంలో వున్న ప్రస్తుత పరిశ్రమలు బాగా పని చేసేట్లు చూచి, వాటిని అవి సమర్థించుకునేట్లు తయారు కావాలని—అని పట్టి ఏనుగుల్లాగా, గుదిబండల్లాగా మిగిలి వుండకూడని, లాభాలు తెచ్చిపెట్టని ప్రతిష్ఠాత్మకమైన పెట్టుబడులు లాగా వుండరాదని అనుకుంటున్నారు.

కేంద్ర మంత్రిమండలి సమావేశాలలో అనేకసార్లు, ఈ సమస్య వచ్చింది. దేశ ఆర్థిక పరిస్థితి సంగతి బాగా తెలిసినవారు చెప్పే దాన్నిబట్టి ఇటువంటి చర్చల్లో వెలుగుకు బయలు వేడి ఎక్కువగా ఉత్పన్నం అయి వుండవచ్చునని తెలుస్తున్నది. అసలు కొంతమంది సీనియర్ మంత్రుల మధ్యనే గట్టి మాటలుబయటపడ్డ యని, కొంతమంది ఈప్రభుత్వరంగపు పరిశ్రమల ప్రాధాన్యం తగ్గడం మొదలైనవి ఇప్పటికీ పద్ధతిలో గూడ వున్నారని అభిజ్ఞులు చెబుతారు.

ప్రభుత్వరంగంలో ఇప్పుడు లేశం మొత్తం మీద 71 కంపెనీలు వున్నాయి. ప్రజలు తమ్మల రూపంలో ఇచ్చిన మొత్తంలో దాదాపు 3వేల కోట్ల రూపాయలు పెట్టుబడి రూపంలో దీనిలో బిగిసి వుంది. ప్రభుత్వరంగం అంటూ ప్రభుత్వం సృష్టించింది గనుక, దానివలన లేశంయొక్క ఆర్థిక సుస్థితి దెబ్బతినకుండా చూచుకోవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది.

ఇప్పుడు ప్రభుత్వరంగంలోని యీ పరిశ్రమలు మొదలైన వాని వలన వస్తున్న లాభం ఒక శాతంగా మాత్రం వుంటున్నది. ఇవిఇంకా ఎక్కువ లాభాన్ని చేస్తే బాగుండుంది శ్రీమతి గాంధి స్వతంగా భావిస్తున్నారు. అంటే ఆమెను ఈ విషయంలో మంత్రిమండలిలోని అందరూ బలపరుస్తున్నారు అన్నది పెద్ద ప్రశ్నగా కన్పిస్తున్నది. ఇప్పటివరకు లభ్యం అవుతూ వస్తున్న విషయాన్ని బట్టి—ఇప్పట అంతా సవ్యంగా వున్నట్లు చెప్పడానికి ఎవ్వరికీ ధైర్యం లభించడంలేదు.

కేంద్ర ఆర్థికశాఖ వారు ఎప్పుడన్నా ఈ ప్రభుత్వరంగం కర్మాగారాలను క్రమబద్ధం చేయాలన్న దృష్టిలో ఎటువంటి ప్రతిపాదనలు చేసినా, కేంద్ర మంత్రిమండలిలో పెద్ద తగాదా అంటుకు పోతూ వుంటుందని అన్ని విషయాలు బాగా తెలిసిన ఒకరు అన్నారు

ఉదాహరణకు: ప్రభుత్వం కంపెనీలో పెద్ద ఉద్యోగాలు వున్నాయి. ఆ ఉద్యోగాలకు పనిమనుష్యులను చెయ్యాలి. మేనేజింగ్ డైరెక్టర్, బిజినెస్ మేనేజర్ లేక ఎటువంటి పెద్ద వ్యాపార సంస్థగాని నడపడం కష్టం. కాని కొన్ని గవర్నమెంటు పరమాలు అటువంట పెద్ద ఉద్యోగస్థులు లేకుండా ఊరుమీద మనుష్యుల్ని నడుస్తున్నాయి. కొంతమంది మేనేజింగ్ డైరెక్టర్లు వున్నారంటే, వారికి పనిచేసే అంత పోకిలు వున్నట్లు కన్పించడం లేదంటారు కొంతమంది 'రిటైర్' అయిన వారు. వారి స్థానాలలో తిరిగి ఎవ్వరినిగాని వేసినట్లు లేదు. కొన్ని కొన్ని పరమాలకు "చైర్మన్"లు లేరు.

శ్రీ ప్రకాశ్ చంద

ఇటువంటి ఉద్యోగాలకు వచ్చేవారికి ఇస్తామంటున్న జీతాలు ఎంతమాత్రం ఆకర్షకంగా వుండటంలేదు. అయినా, ప్రస్తుతం స్థానికులు వేటురంగం కంపెనీలలో ఇటువంటి పదవులలో పని చేస్తున్నవారు ప్రభుత్వ రంగం పరిశ్రమల్లో పని చేస్తామని అంటున్నట్లు చెప్పబడుతున్నది. ఇట్లా అంటూ కూడ ప్రభుత్వరంగం పరమాలలో పెద్ద పదవులకు రిక్రూటమెంటు సంతృప్తికరంగా వుండటంలేదు.

ఇటువంటి సమస్యల సంగతి బాగా తెలిసిన ఒకానొక పరిశ్రమల సలహాదారుడు ఇట్లా అన్నారు: "సోవియట్‌లో సమ్మెకు పెట్టుకొనడం వుండదే, కాని బ్రిటన్‌లో కార్మిక సమ్మెలు ప్రభుత్వం కూడ—ప్రభుత్వ యాజమాన్యాలలో వుండే కంపెనీలు సరిగ్గా పని చేయాలని, కనీసం స్థాయి వేటురంగంలోని పరిశ్రమలలో టీటుగానైనా పని చేయాలని గ్రహించింది. ఇక్కడ గూడా అటువంటి సమర్థ్యాన్ని సంపాదన చేసుకోలేకపోతే, పెట్టిన పెట్టుబడి అంతా వృథయే."

ప్రభుత్వరంగం గనుక సమర్థతతో పని చేయగల పద్ధతిని సాధించలేకపోతే, ఎన్నికలలో ప్రతిపక్షాలలోని—దక్షిణ పార్టీలవారి విమర్శను, తాకిడిని ఎదుర్కొనవలసి ఎన్నుండన్న విషయం శ్రీమతి గాంధి బాగా గ్రహించి వున్నారు.

ప్రభుత్వం వారేమో పరిపాలనా సంస్కరణల సంఘంవారికి ఈ

మంగళగిరి చేనేత సేవా కేంద్రం

మంత్రి శ్రీ గురుమూర్తి సందర్శన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

మంగళగిరి, మార్చి 10: కేంద్రప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన యిక్కడ నిర్వహింపబడుతున్న అఖిలభారత చేనేత బోర్డు యొక్క చేనేత కార్మికుల సేవాకేంద్రాన్ని యీరోజు సాయంత్రం ఆంధ్రప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ గురుమూర్తి సందర్శించారు.

సేవాకేంద్ర డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు, సాంకేతిక సహాయాధికారి శ్రీ ఎం. ఎస్. రామం చేనేత సహకార సంఘ నాయకులు శ్రీయుతులు చిట్టా పెద వెంకటస్వామి, దాసెర్ల రమాకాంతరావు, కాటన బసవరాజు, గంజి పున్నయ్య గురుమల్లయ్య గారలు మంత్రికి స్వాగతమిచ్చి సేవా కేంద్రంలో జరుగుతున్న పనిని వివరించారు.

అనంతరం సేవా కేంద్ర ఉద్యోగులను పుదర్శిస్తూ మంత్రి గురుమూర్తి చేనేత కార్మికులు అజ్ఞానంచేత ఇక్కడికి వచ్చి ఇక్కడ మాతన డిజైన్లు, సాంకేతిక నిపుణత్వం నేర్చుకోటానికి ఉత్సాహంతో రాకపోవే, యీ కేంద్ర అధికారులే చుట్టుపక్కల నిర్వహింపబడుతున్న చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి యీ కేంద్ర ప్రయోజనాన్ని ప్రచారంచేసి వారిలో ఉత్సాహం రేకెత్తించి యీ కేంద్ర నిర్మాణాన్ని సార్థకంచేసుకోవాలన్నారు. ప్రథమంలో మంత్రి యీ కేంద్రాన్ని హైదరాబాదు తరలించాలని అధికారులు తమను, ముఖ్యమంత్రిని పదే పదే ఒత్తిడి చేస్తున్నారని, అది ప్రయోజనకరమేదని, ఆ ప్రయత్నం విరమించవలసిందిగా హెచ్చరించారు.

డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు కేంద్రకృషిని వివరిస్తూ యిప్పటికీ ఈ కేంద్రం ఏర్పడి ఒక సంవత్సరం అయిందన్నారు. మగ్గంమీదికి రాకముందు, మగ్గంమీద వున్నప్పుడు, తరువాత చేనేత వస్త్ర ఉత్పత్తికి అవసరమైన సాంకేతిక సహాయం చేయటమే ఈ సేవాకేంద్రం లక్ష్యమన్నారు, ఇటువంటి కేంద్రాలు దేశంలో బెంగుళూరు బొంబాయి, కలకత్తా, ఇండోర్, కాంచీపురం, మద్రాసులో ఏర్పడ్డాయని, ఆంధ్రప్రదేశ్ అంతటికి యిదే కేంద్రం అని వివరించారు. ఇది ఒక ప్రయోగాత్మక పరిశోధన కేంద్రమని, తెలుపుచేయటం, రంగణఅద్దకం, యిప్పటికి 8 జిల్లాలలో 34 సహకార సంఘాలు యీ కేంద్రసేవను వినియోగించుకున్నాయని వివరించారు. శ్రీ రామం వందన సమర్పణ చేశారు.

కోనసీమ చేనేత పడుగుల తయారీ కార్మికుల సమస్యలు

కోనసీమ చేనేత పడుగులతయారు కార్మికుల (హెండ్‌లూమ్ సైజింగ్ వర్కర్సు) మహాసభ ఫిబ్రవరి 13వ తేదీన చేనేత పరిశ్రమకు నిలయమైన బండార్లంక గ్రామంలో జరిగింది.

సభకు కొత్తపేట, అమలాపురం, రాజోలు తాలూకాలకు చెందిన 15 గ్రామములనుంచి 205 మంది సైజింగ్ వర్కర్లు హాజరయినారు.

పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం హెండ్‌లూమ్ వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు, కార్యదర్శి ప్రసంగిస్తూ, "చేనేత పరిశ్రమలో పడుగులు తయారుచేసే కార్మికుల ఇబ్బందులను పరిష్కరించుకొనుటకు క్రేడ్ యూనియన్ నిర్మాణం తీసుకోవలసిన ఆవశ్యకతను వివరించారు.

కోనసీమలోని మూడు తాలూకాలకు చెందిన 20 గ్రామాలలో 500 మంది చేనేత పడుగులు తయారీ కార్మికులు పనిచేస్తున్నారు.

శ్రీ బళ్లగ వీర్రాజు అధ్యక్షుడుగాను, శ్రీ తులసిగల చినసూరన్న ఉపాధ్యక్షుడుగాను, శ్రీ చింతా సూర్యారావు కార్యదర్శిగాను, శ్రీ దోసిని వెంకటరత్నం సహాయ కార్యదర్శి, శ్రీ ఎర్రా పల్లడరాజు కోశాధికారిగాను, మరొక 14 మంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నికలయినారు.

యూనియన్ రిజిస్టర్ చేయుటకు నిర్ణయించారు. చేనేతపరిశ్రమలో పడుగు తయారు చేసే కార్మికులు కీలకపాత్ర వహిస్తున్నారనీ, వీరు పడుగులు సరిచేయుటకు సరియైన ఖాళీ ప్రదేశములు దొరకక ఎండలోను, వానలోను పనిచేస్తూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్నందున, పరిశ్రమ కల ప్రతి గ్రామంలోను ఖాళీస్థలం కేటాయించాలని తీర్మానించారు.

కోనసీమ కొబ్బరి వర్తక ప్రముఖుని మృతి

కోనసీమ కొబ్బరికాయల ఎగుమతిదార్ల సంఘం అధ్యక్షులు, అంబాజీపేట కొబ్బరి వర్తక ప్రముఖుడు శ్రీ గరిమెళ్ల సత్యనారాయణమూర్తి ఫిబ్రవరి 18వ తేదీన మృతి చెందారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. గత 12 సంవత్సరాలుగా వీరు సంఘ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. కొబ్బరి, కొబ్బరి కాయల ఎగుమతి వ్యాపారం రమారమి 50 సంవత్సరాలనుంచి చేస్తూ, స్థానిక వర్తక ప్రముఖులలో ప్రఖ్యాతిచెందారు.

ఏనుగుపల్లిలో 200 ఎకరాల్లో బి.ఆర్. 8 దాళ్వా సాగు

కొత్తపేట తాలూకా ఏనుగుపల్లి గ్రామములో 200ఎకరాల్లో పేలురకపు వంగడంగా ఏరిగుర్తించబడుతున్న బి.ఆర్.8 వరిని, దాళ్వా పంటగా వేస్తారు. ఈ గ్రామాన్ని వ్యవసాయ శాఖాధికారులు, సత్తనమున ఎన్నిక గ్రామంగా నిర్ణయించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు, సస్యరక్షణ శాఖాధికారి ఇటీవల పంటచేలను చూసి సంతృప్తిచెందిరి. అధికారులు రైతులకు సలహాలిస్తూ సమయానికి పురుగుమందులు వాడాలనీ, పంట నష్టపడకుండా ఎలుకలబారి నుంచి సస్యాన్ని రక్షించాలనీ చెబుతూ, వాటికి అధికారులనుంచి సహాయ సహకారాలు అడిగిన వెంటనే సమకూర్చబడగలవని హామీ ఇచ్చారు.

కొత్తపేట తాలూకాలో దీనదయాళ్ ఉపాధ్యాయ మృతికి సంతాప సభలు

భారతీయ జనసంఘం నాయకులు శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ ఆకస్మిక మృతికి తూర్పు గోదావరిజిల్లా కొత్తపేట పట్టణంలోని కార్పొరేషన్ సత్రంలో అఖిలపక్ష సానుభూతి సభ ఫిబ్రవరి 12న జరిగింది. శ్రీ తణుకు భాస్కరరావు అధ్యక్షత వహించారు.

ధర్మ ప్రచార సంఘం తరపున శ్రీ విరాజా రామారావు, కాంగ్రెస్ తరపున డాక్టర్ కె. వి. సుబ్బారావు, శ్రీ ఎస్.వి.వి. సత్యనారాయణమూర్తి, శ్రీ కె. రంగనాథం, డాక్టర్ ఎ.వి. భద్రం, శ్రీ డి. రామచంద్రుడు, తాలూకా మహిళా జనసంఘం తరపున శ్రీమతి వక్కలంక కనకదుర్గాదేవి, ప్రసంగించి దీనదయాల్ ఆత్మశాంతికై మౌనం పాటించారు. మహిళా జనసంఘ సభ్యులు 12రోజుల ఏకభుక్తం తీసుకొనుటకు తీర్మానించారు. శ్రీ బి. వెంకటరత్నం వందనసమర్పణ చేశారు.

కొత్తపేట తాలూకా, గోపాలపురంలోగల శ్రీ సంజీవరెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణ అధ్యక్షతను సంతాప సభ జరిగింది. విద్యార్థి వాయకులు ప్రసంగించారు.

కొత్తపేట తాలూకా అభివృద్ధి సంఘ సమావేశం

కొత్తపేట తాలూకా అభివృద్ధి సంఘ సమావేశం ఫిబ్రవరి నెల 11వ తేదీన పలివెల సత్రంలో జరిగింది. శ్రీ తురగా పురుషోత్తం అధ్యక్షతవహించారు. తాలూకా నలుమూలలనుంచి దాదాపు 40 మంది సమావేశానికి హాజరయినారు తాలూకా అభివృద్ధికి, ఫిర్కాలవారీగా 5గురు చొప్పున కమిటీలు ఏర్పాటుచేసుకున్నారు. ఆత్రేయపురం, కొత్తపేట, నగేంద్రపురం, గన్నవరం ఫిర్కాలకు కమిటీలు ఏర్పాటుఅయినవి.

క్రిందివారితో కార్యవర్గము ఏర్పాటయింది: అధ్యక్షులు శ్రీ తనుమూరి సూర్యనారాయణరాజు, ఉపాధ్యక్షులు శ్రీ దుర్గా రామారావు, కార్యదర్శి శ్రీ దెందులూరి వీరభద్రరావు, సహాయ కార్యదర్శి శ్రీ టి.వి.రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీ పెన్నేటి సత్యనారాయణరాజు, శ్రీ అయ్యంగారి సుబ్బారావు, శ్రీ ముర్యాల సుబ్బారాయుడు, శ్రీ రిచర్ల సుబ్బరాజు, శ్రీ వక్కలంక కైలాసనాథశర్మ, శ్రీచింతం రామారావు, శ్రీ ఎర్రాప్రెగడ శ్రీరామమూర్తి.

తాలూకాలో జరుగవలసిన అభివృద్ధి కార్యక్రమాల అమలు గూర్చి ప్రతి నెలా సమావేశాలు జరిపి, చర్చించి అవసరమైన తర్కములు తీసుకొనుటకు, రాజకీయ ప్రమేయాలు లేకుండా, గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని తీర్మానించి, తమ గుర్తింపుకై మంత్రివర్గ ప్రముఖులను కలుసుకొనుటకు కొంతమంది ప్రముఖులతో హైదరాబాద్ త్వరలో వెళ్లుటకు తీర్మానించారు.

—:o:—

పామర్రు బట్టల వర్తకసంఘం ఎన్నికలు

పామర్రు, మార్చి 9: కృష్ణాజిల్లా పామర్రు బట్టల వర్తకసంఘం ఎన్నికలు శ్రీ ముప్పిడి శ్రీరామమూర్తి అధ్యక్షతన గత నెల 29 వ తేదీ జరిగాయి. నూతన అధ్యక్షులుగా తిరిగి శ్రీ దుగ్గిరాల రాధాకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీ నీలిశెట్టి కోటయ్య, కార్యదర్శిగా శ్రీ అబ్దుల్‌ఖయ్యూం (కలీల్) కోశాధికారిగా శ్రీ పోలవరపు అప్పలస్వామి, సంయుక్త కార్యదర్శిగా శ్రీ కటారి వెంకటేశ్వరరావు, శ్రీ మ:ప్పిడి శ్రీరామమూర్తి, శ్రీ వెన్నా నారాయణస్వామి కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు,

పశ్చిమ కృష్ణా తంతి తపాలా శాఖ ఇ. డి. ఉద్యోగుల సంఘం

విజయవాడ, మార్చి 12: పశ్చిమ కృష్ణా తంతితపాలాశాఖ ఇ.డి. ఉద్యోగుల సంఘ నవ వార్షిక మహాసభ విజయవాడ హెడ్ పోస్టాఫీసులో ఇటీవల శ్రీ కాసాని అప్పయ్య అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి ప్రవేశపెట్టిన వార్షిక నివేదిక జమాఖర్చుల పట్టిక ఆమోదింపబడిన తరువాత నూతన సంవత్సరానికి శ్రీయుతులు కాసాని అప్పయ్య (అధ్యక్షులు), జి.సూర్యనారాయణ, జి. రంగారావు, జి. గోపాలరావు, జి. అనంతరామశర్మ, ఎస్. ఎస్.వి.ఎల్. ఆచార్యులు (ఉపాధ్యక్షులు) పి. రామమూర్తి (కార్యదర్శి), వి. నరసింహులు, ఎం. ఈశ్వ, ఎస్. మల్లేశ్వరరావు (సహాయ కార్యదర్శులు), ఎ. సీతారామయ్య (కోశాధికారి), పి.వి.ఎన్. ఆచార్య (సహాయ కోశాధికారి), కె. వెంకటేశ్వరరావు (నిర్మాణ కార్యదర్శి), సి. వెంకటేశ్వరరావు (ఆడిటర్) గాను ఎన్నుకోబడ్డారు.

అఖిలభారత సంఘం సమర్పించిన కనీస కోర్కెలను భారతప్రభుత్వము ఆమోదించాలని కోరుతూ తీర్మానించారు. నూజివీడు సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది వ్యతిరేక చర్యలను గర్హిస్తూ మరో తీర్మానం ఆమోదించబడింది.

కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి వందన సమర్పణతో కార్యక్రమం సమాప్తమైంది.



రూ 11_5 లక్షలతో నిర్మించిన వాల్తేరు కొత్త రైల్వేస్టేషన్ మార్చి 8 వ తేదీన దీని నుంచి రాకపోకలకు ప్రారంభోత్సవం జరిగింది. అన్ని తరగతుల రైలు ప్రయాణీకులకు యిందులో సకల సౌకర్యాలు కల్పించారు.



వాల్తేరు కొత్త రైల్వే స్టేషన్‌లో మూడు రిఫ్రెషింగ్ రూమ్‌లను ఏర్పాటుచేశారు. అందులో రెండు పడకలు వున్న ఎయిర్‌కండిషన్డు రూమ్ ఒకటి వున్నది. ఈ ఫొటోలో ఒక రిఫ్రెషింగ్ రూమ్ ను చూడవచ్చు.

టూరిస్టు బస్సు ప్రమాదం

బాధితులకు సహాయం

నెల్లూరు, మార్చి 10: గాయపడిన వారికి రైల్వే అధికారులు 9200 రూపాయలను పంపిణీచేశారు. తీవ్రంగా గాయపడిన ఒక్కొక్కరికి 400 రూపాయలూ, కొద్దిగా గాయపడిన ఒక్కొక్కరికి 200 రూపాయలు అధికారులు ఇచ్చారు.

ప్రమాదానికిలోనైన బస్సు డ్రైవరు పోలీసులకు లొంగి పొయ్యాడని తెలుస్తున్నది. కండక్టర్ మాత్రం ఇంకా పరారీలోనే వున్నాడట.

భద్రాద్రిఆలయంలో మహా సంప్రోక్షణ

—14 వ తేదీన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: శ్రీ భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామివారి నూతన గర్భాలయ సంప్రోక్షణోత్సవములు ఇనాళ పంచాహ్నిక దీక్షతో పంచరాత్రాగమ విధానాను సారముగా ప్రారంభమయినాయి.

15వతేదీఉదయం10—27గంటలకుజరిగే నూతన గర్భాలయ విమాన మహా సంప్రోక్షణ, శ్రీ సుదర్శన చక్రప్రతిష్ఠ, కళ్యాణమండపం నందు చక్రప్రతిష్ఠ ఉత్సవాల్లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మార్చి 14 వ తేదీన రాత్రి రైలులో హైదరాబాదునుంచి బయలుదేరి కొత్తగూడెం చేరి అక్కడినుంచి కారులో భద్రాచలం చేరుకుంటారు. 14 వ తేదికి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు చేరుకుంటారు. దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కొండపల్లి వాసుదేవరావు ఇవ్వాళ సాయంత్రం బయలుదేరి భద్రాచలం చేరుకుంటున్నారు.

శ్రీ పసుమా మరైజిద్యుంగారు 92 సంవత్సరముల వారై రాజాలనందున వారి ప్రతినిధిగా శ్రీ నిల్లపుత్తూర్, శ్రీ పట్టాభి రామజియ్యంగార్‌ని వారు ఈ ఉత్సవాలకు ఆధ్వర్యం వహించవలసిందిగా పంపించారని కమిషనర్ శ్రీ వాసుదేవరావు తెలియజేశారు. బదురు శ్రీ కందివాడకోటి పీఠాధిపతులు ఈ ఉత్సవములో పాల్గొంటున్నారు.

శ్రీ చిల్లాపు శ్రీనివాసాచార్యులు, శ్రీ లక్ష్మీనాథ రామనాథశాస్త్రి, శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యంశాస్త్రి ప్రభృతులు ఈ ఉత్సవములో పాల్గొంటున్న పండితబృందంలో ఉన్నారు.

—:o:—

కొత్తపేట తాలూకా జనసంఘం కార్యవర్గం సంతాపం

కొత్తపేట తాలూకా జనసంఘం కార్యవర్గం డాక్టర్ ఆకెళ్ళ వీరభద్రం అధ్యక్షతను సమావేశమై, శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ హఠాన్మృత్యుకి సంతాపం ప్రకటించింది. సంతాప తీర్మానం శ్రీ బి. వెంకటరత్నం ప్రవేశపెట్టారు. సభ్యులు మౌనంగా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

గ్రామీణ వైద్యుల రాయబారం

విజయవాడ, మార్చి 9: గ్రామీణ వైద్యులుగా పనిచేయుచున్న శ్రీ వెంకటేశ్వర, రామమోహన ఆయుర్వేద కళాశాలల పూర్వ విద్యార్థుల సంఘం యిక్కడ సమావేశమై ప్రభుత్వం యీ తరగతులవారికి యిచ్చ నిల్పయించిన శిక్షణవారాన్ని మూడు నెలలకు పరిమితం చేయాలని, శిక్షణకాలంలో పూర్తి జీతంమీద శలవు మంజూరు చేయాలని, శిక్షణ అనంతరం వారిని వారి వారి స్థానాలలోనే తిరుగ నియమించాలని ప్రభుత్వానికి నివేదించటానికి ఒక రాయబారవర్గాన్ని పంపాలని తీర్మానించారు.

మార్చి 15వ తేదీని ప్రభుత్వ ప్రతినిధులను కలుసుకొనే రాయబారవర్గంలో శ్రీయుతులు డా. ఎ. వి. ఎల్. నరసింహారావు, డా. బంధ్యాల భాస్కరశాస్త్రి, డా. ఎస్. జనార్దన శర్మ లేక డా. పి. వెంకట్రావును ఎన్నుకున్నారు.

—:o:—

జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం

వింతకాని, మార్చి 6: ఖమ్మం జిల్లాపరిషత్ హైస్కూలు ప్రథమ వార్షికోత్సవం యిక్కడ ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. బి. ప్రకాశరావు అధ్యక్షతన వైభవంగాజరిగింది. లోకల్ రైల్వే ఆఫీసు ఆఫీసర్ శ్రీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినసభలో ప్రసిద్ధ కవయితలు శ్రీయుతులు పైడ్రేయ, రావెళ్ళ వెంకట్రామారావు ప్రసంగించారు. అనంతరం లటపాటలపోటీలలో గెలుపొందినవారికి శ్రీ పైడ్రేయ బహుమతిప్రదానంచేశారు.

ఈ సందర్భంలో హిందీ పండితులు శ్రీషంసుద్దీన్‌అధ్యాయోలంకెలిందేలు'నాటకం ప్రదర్శింపబడింది.

శ్రీ షంసుద్దీన్ స్వాగతంపలికారు. శ్రీ సి. బి. ప్రకాశరావు వందనసమర్పణ చేశారు.

పంచదార పెంపకం దార్ల శిక్షణ కేంద్రం

గుణదలలో నిర్వహణ

విజయవాడ, మార్చి 9: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుపోషణశాఖ ఆధ్వర్యాన గుణదలలోని బేకర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఈ నెల 13, 14, 15 తేదీలలో ప్రప్రథమ అఖిలభారత పందుల పెంపకందార్ల శిక్షణ కేంద్రం నిర్వహింపబడుతోంది.

ఢిల్లీ, లోనావలగరాలలో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రవీణులతోనూ పందుల పోషణలో మాంస నాణ్యత నిర్ణయించే సాంకేతిక విజ్ఞాన ప్రవీణులు హాజరవుతున్నారు.

భారతప్రభుత్వం ప్రోద్బలంతో ఈ కేంద్రం నిర్వహింపబడుతోంది.

జాతీయ వైద్య విజ్ఞాన సభ

డా॥ శంకర్, సంజీవరావు ప్రసంగాలు

విజయవాడ, మార్చి 9: నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ జాతీయ వైద్య సంఘ, ఆంధ్రప్రదేశ్ వైద్య అధికారుల సంఘ సంయుక్త మహాసభ సందర్భంలో నిన్న సాయంత్రం విజ్ఞానసభ నిర్వహింపబడింది. డా. టి. వి.ఎస్. చలపతిరావు అధ్యక్షతవహించారు. డా. పద్మనాభరావు ప్రారంభోత్సవం చేశారు. డా.బి. సంజీవరావు, రక్త చికిత్స విధానం విషయంలో తాము జరిపిన పరిశోధన కృషిని ఫిలిం ప్రదర్శనం సహాయంతో వివరించారు. డా. బంధ్యాల శంకర్ వైద్యశాస్త్రంలో అణు విజ్ఞాన పరిశోధనలవల్ల వ్యాధి నిర్ణయం ఎలా చేయగలమో ఫిలింద్వారా నిరూపిస్తూ ప్రసంగించారు.

వీరిరువురి కృషిని డా.టి.వి.ఎస్. చలపతిరావు ఘనంగా ప్రశంసించి ఆయుర్వేద వైద్యములో ఎంతో విశిష్టమైన సంపద దాగి ఉన్నదని ధానినంతా బయటికి తీసుకురావాల్సిన బాధ్యత ఆయుర్వేదం అధ్యయనం చేసిన వైద్యులపై కలదని హెచ్చరించారు. సృజనాత్మకమైన ఆలోచనాశక్తితో స్వంత పరిశోధన చేయాలని, ప్రతి దానికి ఇతర దేశాలను అనుకరించకూడదని హితవు చెప్పారు.

డా. ఎస్. నరసింహారావు వందనసమర్పణ చేశారు.

శ్రీ రామకృష్ణపరమహంస 133 వ జయంతి ఉత్సవం

విజయవాడ, మార్చి 4: శ్రీ రామకృష్ణ పరమహంస 133వ జయంతి ఉత్సవాలు ఇక్కడ శ్రీ రామకృష్ణసమితి ఆధ్వర్యాన శ్రీ స్వామి వివేకానంద విజ్ఞానమందిరంలో మూడు రోజులపాటు నిర్వహింపబడి నిన్నటితో సమాప్తమైనవి.

ఈ మూడు రోజులు ఉదయం పూజ, సంకీర్తన, గీతాపారాయణ నిర్వహింపబడ్డాయి. మొదటిరోజు శ్రీ రామకృష్ణ చిత్రపటాన్ని పూలతోరణంతో తీసుకువచ్చారు. శ్రీమతి కె.వి. రమణమ్మ సంకీర్తన గానం చేసిన తరువాత శ్రీ జోగేశ్వరరావు ప్రసంగం చేశారు.

రెండవ రోజు శ్రీ డి. వీరభద్రరావు సంకీర్తన గానం చేశారు. శ్రీ నందిగామ గురునాథ మహాంకాళిరావు, శ్రీ రామకృష్ణ కథాగానం చేశారు. శ్రీ చిరంతనానందస్వామి అధ్యక్షత వహించారు.

మూడవరోజు శ్రీ అలపాటి రామారావు సంకీర్తన గానం చేశారు. శ్రీ రాగం ఆంజనేయులు ప్రసంగించారు. శ్రీ చిరంతరానందస్వామి అధ్యక్షతవహించారు.

విజయ భారతీ నాట్యమండలి నూతన కార్యవర్గం

విజయవాడ, మార్చి 4: విజయవాడ సత్యనారాయణపురంలో విజయభారతీ నాట్యమండలి నూతన కార్యవర్గ ఎన్నికలు శ్రీ సిరిపురం కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. శ్రీయుతులు లంక సుబ్రహ్మణ్యశాస్త్రి (అధ్యక్షులు) పసుమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి (ఉపాధ్యక్షులు), తడికమర్ల సీతారామరాజు (ప్రధాన కార్యదర్శి, శిరిపురపు వెంకటదుర్గా మల్లేశ్వర శర్మ, గోరంట్ల వెంకటప్పయ్యశాస్త్రి (కార్యదర్శులు), అన్నాప్రగడ లక్ష్మీకాంతరావు, మన్నే సుబ్రహ్మణ్యం (డైరెక్టర్లు), గబ్బిట వెంకట శివరామకృష్ణరావు, పి. బాపయ్యనాయుడు, కె. డానియల్, చేలేంద్ర బసవరాజుశర్మ (సభ్యులు)ఎన్నికైనారు.

నర్సాపురం పురపాలక ఎన్నికలు

పోటీచేస్తున్న అభ్యర్థులు

నరసాపురం, మార్చి 7: నరసాపురం పురపాలక సంఘ ఎన్నికల పోటీలో యీ క్రింది వారు పోటీ చేస్తున్నారు.

1వ వార్డు:— శ్రీయుతులు వప్పుల సత్యనారాయణ, బర్రె వెంకటేశ్వరరావు, బొడ్డ ఆంజనేయులు, రేవు లక్ష్మణరావు గారలు. 2వ వార్డు:— నిడమోలు రామచంద్రరావు, బసవాని సుబ్బారావు, భూపతి రామకృష్ణారావు, మానెం సుబ్రమణ్యం, రిజర్వుడు:— షెడ్యూలు తరగతి):—గుర్రం లోకేశ్వరరావు దొండపాటి బాపనయ్య. 3వ వార్డు:—పాలకోడేటి సూర్యనారాయణమూర్తి, పీసపాటి వెంకట రామవాచారి, రవుతుల పరశురామారావు. 4వ వార్డు:—కనుమూరి బాలకృష్ణారావు, కాకిలేటి సీతారామయ్య, నవుబత్తుల రామమూర్తి, పెదశింగు నాగేశ్వరరావు, రంగినీడి నరసింహారావు, వర్ధినేని సూర్యనారాయణ. 5వ వార్డు:— కోటవల్లి రామారావు, కోటవల్లి, వాసుదేవరావు, కోలమూరి సంజీవరావు, నల్లం నరసింహులు, వానపలి సత్యనారాయణ. 6వ వార్డు:— కోటవల్లి రామారావు గుడ్డటి భానుమూర్తి, పసుమర్తి సుబ్బారాయుడు, శ్రీమతులు పాలంకి లక్ష్మి, పాలంకి లక్ష్మీకాంతం, శ్రీ వట్టికూటి వెంకటచెలం, లేపూరి నరసింహాలవు అనేబోను. 7వ వార్డు—: కొణకంచి శ్రీనివాసరావు, పాన్నపల్లి సుబ్రమణ్యం సోలిశెట్టి సత్యనారాయణ, రామపరపు శ్రీ రామమూర్తి. 8వ వార్డు:— అడ్డగళ్ళ సత్యనారాయణ, ద్వారపూర్ణచంద్రరావు. 9వ వార్డు:— కనకం శ్యామలయ్య, గాదిరెడ్డి వెంకటేశ్వరరావు, పాన్నపల్లి వెంకటేశ్వరు ్లు, బొబ్బిలి వెంకట కృష్ణారావు. 10వ వార్డు:—ఆళ్ళవు గంగరాజు, పసుకం కోటు వీరయ్య 11వ వార్డు:— కామన హనుమంతరావు, కోసూరి పాండు రంగమూర్తి నల్లా కోటీసూర్యనారాయణ.12వ వార్డు:— మహమ్మద్ అత్తావ్ అహ్మదు, మహమ్మదు అలీఖాన్, రాపాక మంగరాజు, రావిఫార్లెను రిజర్వుడు: (మహిళా స్థానం) జిల్లెల్ల విజయలక్ష్మి, సిర్రా పద్మావతి, గోడదాసు మంగాయమ్మ. 13వ వార్డు:—కామన వెంకన్న కొవనాతి సోలిశెట్టి, 14వ వార్డు:—కొక్కిరిగడ్డ వసమయ్య, కొప్పాడ సాంబమూర్తి. 15 వ వార్డు:—చెరుకూరి లక్ష్మణరావు, పడాల శ్యామసుందరరావు. రిజర్వుడు (మహిళా స్థానం) కడలి కనక మహాలక్ష్మి, గుర్రం మభద్రచింతా సావిత్రమ్మ, పతిత తిరుపతమ్మ రాపాక సీతామణి. 16వ వార్డు:— కోసూరి వ్యాసిశేషవరావు అనే శేషవపాయి, జక్కం సత్యనారాయణ. 17 వ వార్డు:— కటికెల శ్రీరాములు, తేతా గంగాచెలం, 18వ వార్డు:— జక్కంపూడి పీర్రాజు, మహమ్మద్ అజీజు సిర్రా జీవానందం, సిర్రా తిరుపతి వెంకన్న 19వవార్డు:—బళ్ళ కొండలరాయుడు, మంగం బాలసుందరరం. రిజర్వుడు (షెడ్యూలు తరగతి) ఆడిదెల అగస్త్యయకులు, కొల్లాబత్తుల శ్రీనివాసరావు, జనదాల చింతామణి 20వ వార్డు చించిలాపు చింతారావు, మంగి అప్పారావు.

—:o:—

డాక్టర్ అల్లాడి మహాదేవయ్య మృతి

నెల్లూరు, మార్చి 6: 50 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో సేవచేస్తున్న ఈ పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లాడి మహాదేవయ్య నిన్న సాయంకాలం మృతి చెందారు. ప్రసూతి వైద్యంలో ఆయన నిపుణులు.

ఆయనకు భార్య (అన్నపూర్ణమ్మ, మాజీ ప్రెసిడెంట్ మేజిస్ట్రేట్) 5గురు కుమారులు, 5 గురు కుమార్తెలు ఉన్నారు. పద్మభూషణ మామిడిపూడి వెంకటరంగయ్య పిరి మామగారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ మామిడిపూడి ఆనందం, శ్రీ వెంకటరంగయ్య నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

డాక్టర్ మహాదేవయ్య మృతికి సంతాప సూచకంగా మెడికల్ షాపులన్నీ మూసివేయబడినవి.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్య పుస్తకాలు, పోస్టల్ ట్యూషన్ ఛార్జీలు వైద్య చేయబడును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనూ సంపాదించి పంపిస్తాము ఆసక్తి కలవారు వుండినట్లయితే ఉచితముగా మరియు వివరములుగా తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్

8, స్ట్రాంగిర్సు విధి, మద్రాసు—1.



తలనొప్పియా?

అనాసిన్

నొప్పి నివారణకు

అమోఘమైంది ఎందుకంటే

అది 4 విధాలుగ పని చేస్తుంది

అతి శీఘ్ర నివారణకు

2 అనాసిన్ తీసుకోండి

Regd. user: Geoffrey Manners & Co. Ltd

స్టాండర్డుబాటరీస్ లిమిటెడ్ పెవిలియన్

"ఎమ్యునిటీకి పర్యాయ పదం స్టాండర్డు" అనుటందేజలిశయోక్తికాదు. అనేకరకాలకు ఉపయోగించే బ్యాటరీల పుట్టుతలో స్టాండర్డు బ్యాటరీలదే పైచేయి.

బ్యాటరీలకొరకు వీరు ఇండస్ట్రియల్ ఎలక్ట్రికల్సు, ట్రాక్టర్లను ట్రాక్టర్ బ్యాటరీలను ఎమర్జెన్సీ లైటింగ్ పరికరాలనుకూడ తయారు చేస్తున్నారు.

స్టాండర్డు మినీట్రక్కు— కార్, స్కూటర్—పతిక్ ఎలక్ట్రిక్ కార్, వాహని, ఎలక్ట్రిక్‌ట్రాక్టరు—సహాయక్, విశదం చేశారు.

ఎలక్ట్రిక్ ట్రక్కు క్రేనుకలను ప్రదర్శిస్తున్న విభాగము చిన్నదైనా ఆకర్షణీయంగా వుంది.

ఈ ప్రదర్శన శాలలో ముఖ్యంగా మాట్లాడగింది ఉపయుక్తమైనది డి.సి.లో పనిచేసే ట్యూబులైటు ఒకటి. వీరు తయారు చేస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలలో అనేకం అస్సత్రులు, ఫ్యాక్టరీలు మొదలైన వానిలో ఉపయోగపడుతున్నాయి.

స్టాండర్డు బాటరీస్ లిమిటెడ్ ప్రతినిధి శ్రీ యం. ఇ. రామానుజం ప్రదర్శనశాలను పత్రికా ప్రతినిధులకు సమక్షంలో వివిధ పరికరాల ఉపయోగము వాడేవిధానమును జరిపి ఘటించారు.

వార్సాలో పోలీసుల ప్రదర్శకుల ఘర్షణ

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయముముందు విశ్వవిద్యాలయం వద్ద గుంపులపై బాష్పవాయు ప్రయోగం

వార్సా, మార్చి 12:

పోలిష్ రాజధాని వీధులలో నిన్నటి రోజంతా దౌర్జన్య చర్యలు విపరీతంగా జరిగాయి. మధ్య వార్సాలోని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యాలయం ఎదుట గతరాత్రి ఉక్కు టోపీలు ధరించిన మిలిటరీ పోలీసులు ప్రదర్శకులతో ఘర్షణపడ్డారు.

అంతకుముందు విశ్వవిద్యాలయం బయట 10 వేలమంది ప్రదర్శకులకు సైనిక పోలీసులకు సంఘర్షణ జరిగింది. సైనిక పోలీసులు బెత్తాలతో అతికష్టంమీద ముందుకు త్రోసుకుని వెడుతుండగా ప్రదర్శకులు, "గెస్టాపో, గెస్టాపో" అని నినాదాలు చేశారు. ప్రదర్శకులు, పోలీసులు ఒకరిపై నొకరు కలబడుతూ రోడ్డుమీదకు వెడుతుండగా గుంపు కేకల్తిమించి స్త్రీల ఆర్తనాదాలు విన్పించాయి. వీధులలో బాష్పవాయుగుండ్లు ప్రేలాయి.

గత వారాంతం జరిగిన సంఘర్షణల గురించి చర్చించడానికి విద్యార్థులు, ఆచార్యులు విశ్వవిద్యాలయం లోపల సమావేశం జరుపుతుండగా గుంపులు నిన్న మధ్యాహ్నం నుంచి విశ్వవిద్యాలయం బయట గుమికూడ నారంభించారు. గతవారాంతం సంఘర్షణలలో 58 మంది గాయపడ్డారు. సైనిక పోలీసులు బెత్తాలతో తరిమినప్పుడు ప్రదర్శకులు జట్లు అక్కడకు సమీపంలోని క్రైస్తవాలయంలో తలదాచుకొన్నారు.

సైనిక పోలీసులు ప్రదర్శకులను విశ్వవిద్యాలయం రహదారినుంచి ప్రక్కవీధులకు తరిమికొట్టారు. ఆ వీధులలో రిజర్వు ఆక్సిలరీ పోలీసులు ప్రదర్శకులకోసం ఎదురుచూస్తున్నారు. ప్రదర్శకులు రాగానే ఆక్సిలరీ పోలీసులు బెత్తాలనుతీసి గుంపుపై బడ్డారని ఒక ప్రత్యక్షసాక్షి పేర్కొన్నారు.

సైనిక పోలీసులుజట్లుజట్లుగా ముందుకు వచ్చి గుంపు లొంగనప్పుడు బాష్పవాయువును ప్రయోగించారు. 'అజీజ జెరోజోలింస్కీ ప్రాంతంలోగల ఒక పెద్ద డిపార్ట్‌మెంటల్ స్టోర్సుముందు గుమికూడిన గుంపులను చెదరగొట్టడానికి కూడా సైనిక పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

నగరంలోని మరొక ముఖ్యవీధిగుండా బాలబాలికలు నినాదాలుచేస్తూ, వూరేగింపు జరిపారు. ఒకచోట ఉక్కుటోపీలు ధరించిన వేత్రధారులయిన సైనికపోలీసులు వారిని అటకాయించారు.

నోవోట్నీపై యివ్వడే దర్యాప్తుకోరు: చెక్ పత్రిక వెల్లడి

వియన్నా, మార్చి 2 : అధ్యక్షుడు ఆంటోనిన్ నోవోట్నీని పదవీచ్యుతుణ్ణిచేయడానికి తక్షణమే ఎలాంటి చర్యను తీసుకోబోరని చెకోస్లావాకియా కమ్యూనిస్టుపార్టీపత్రిక "రూడేప్రావో" తెలియజేసింది.

నోవోట్నీ తన రాజకీయ ప్రతికక్షులపై ఉపయోగించిన పద్ధతులను యిప్పటి ప్రభుత్వం ఉపయోగించదలచుకోలేదని పత్రిక వ్రాసింది.

చెకోస్లావాకియాలో రాజకీయ అధికారయంత్రాంగంలో మవులికమార్పులను బాధ్యతాయుతమైన పద్ధతులలో తీసుకొనిరావాలంటే ఒక్కరోజులో అది పూర్తి కాజాలదనిపత్రిక పేర్కొన్నది.

గతంలో సరిఅయిన అంచనాగాని, హేతువాదంగాని లేకుండా తొందరపడి మార్పులు జరిగాయని పత్రిక తెలిపింది.

ఇదిలా వుండగా మార్చి 15న జరుగవలసి వున్న పార్టీ కేంద్రసంఘం సమావేశం వాయిదా పడిందనే వూహాగానాలు వినవస్తున్నాయి. నివుణులు కేంద్రసంఘంలోని ఎన్నికయిన సభ్యుల బృందం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నదని రూడేప్రావో తెలిపింది.

నోవోట్నీని పార్టీ అధినేతగా తొలగించిన డిసెంబర్, జనవరి సమావేశాల ఫలితంగా పొందిన అనుభవందృష్ట్యా కేంద్ర సంఘం వ్యవహరిస్తుందని ఆశించవచ్చునని పత్రిక వ్రాసింది. దీనినిబట్టి పాతపద్ధతి కమ్యూనిస్టులనుంచి కొంత ప్రతిఘటన వున్నప్పటికీ ప్రభుత్వ ధాష్టీకం సడలింపు విషయమై మరికొన్ని నిర్ణయాలను తీసుకోడం జరుగగలదని అభిప్రాయపడుతున్నారు. అంతే కాకుండా శ్రీ నోవోట్నీ నామమాత్రపు వ్యక్తిగా అధ్యక్షునిగా వుండడానికి అనుమతించగలరనుకొంటున్నారు.

చెకోస్లావాకియా రాజ్యాంగం ప్రకారం శ్రీ నోవోట్నీ తనకు తానుగా తప్పుకొంటేతప్ప ఆయనను పదవీచ్యుతుణ్ణి చేయడానికి వేరు మార్గంలేదని ప్రాగ్‌లో వర్గాలవారు పేర్కొన్నారు. అందుచేత శ్రీ నోవోట్నీ కావాలనుకొంటే తన పదవీకాలం ముగిసేవరకు అంటే వచ్చే ఏడాదివరకు అధ్యక్షపదవిని పట్టుకొని వ్రేలాడవచ్చు.

చెకోస్లావాకియా పోలెండ్ సంఘటనలపై రష్యా ముభావంగా వుంది. పరిస్థితిని మరింత విషమింపజేయడంద్వారా తూర్పు ఐరోపా రాజ్యకూటాన్ని ఇంకా ఎక్కువ ఇబ్బందులకు గురిచేయకుండా నివారించడంకోసమే రష్యా యిలా మాట్లాడకుండా వుండనుకొంటున్నారు.

ఇటీవల బుడాపెస్ట్‌నభ నుంచి నిష్క్రమించిన రుమేనియా తూర్పు ఐక్యత పణంగా తన ప్రయోజనాలు సాధించుకోవాలనుకొనడం ఆందోళనకరంగా తయారైంది.

చెకోస్లావాకియా పోలెండ్‌లలో జరిగిన సంఘటనలు, అక్కడి ప్రభుత్వాలు మరింత ఉదారంగా వుండేటట్లు చేయడానికి ఉద్దేశించినవిగా రష్యా అభిప్రాయపడుతోందని మాస్కోవర్గాలవారు చెప్పారు.

వార్సా సభపై ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, మార్చి 12 : సోవియట్ కమ్యూనిస్టు వార్తాపత్రిక ప్రావ్దా వార్సా అధినాయక సభపై మొదటిసారిగా నిన్నవ్యాఖ్యానం చేసింది. అయితేరుమేనియానుమాత్రం విమర్శించలేదు. సోవియట్ — అమెరికా అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందం ముసాయిదాపట్ల సభలో పాల్గొన్న పెక్కు దేశాలు అనుకూలతను వ్యక్తపరిచాయని పత్రిక వ్రాసింది.

ప్రైవేట్ ప్రెస్‌లకు ప్రభుత్వం పనులు

శాసనసభలో వినుర్న

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12—ప్రభుత్వానికి ఒక ముద్రణాలయం వుండగా ప్రైవేటు ముద్రణాలయాలకు ప్రభుత్వ ముద్రణ పనులు అప్పగించడాన్ని నేడు శాసన సభలో ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ఆక్షేపించారు.

శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ, పరిశ్రమలమంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి 1966 — 67 సంవత్సరంలో ప్రభుత్వం ప్రైవేటు ముద్రాపకులకు రు11 లక్షలు చెల్లించిందని అన్నారు. 1964—65, 1965—66 సంవత్సరాలలో ఏటారు 6 లక్షలు వారికి చెల్లించడం జరిగిందని కూడా ఆయన అన్నారు.

ప్రైవేటు ముద్రణాలయాలకు పని అప్పగించడానికి కారణాలను వివరిస్తూ ప్రభుత్వ ముద్రణాలయంలోని యంత్రాలు పాతవై పోయాయని, కొత్త యంత్రాలను ధనాభావం వల్ల ఇంతవరకు తెప్పించడం జరుగలేదని శ్రీ గురుమూర్తి అన్నారు. ప్రభుత్వ ముద్రణాలయ తూనిక సంవత్సరానికి ఒక లక్ష 5 వేల పుటలు మాత్రమేనని, ప్రభుత్వ ముద్రణావసరాలు ఒకటిన్నర లక్షల పుటల వరకు ఉన్నదని ఆయన అన్నారు.

గత సంవత్సరం జనరల్ ఎన్నికల నిమిత్తం వోటర్ల జాబితా ముద్రించవలసి ఉన్నందున కూడా ప్రైవేటు ముద్రాపకులకు ఎక్కువ పని అప్పగించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ప్రభుత్వ ముద్రణాలయంలో షిఫ్టు పద్ధతి ఎందుకు ప్రవేశ పెట్టడం జరుగలేదని సభ్యులు ప్రశ్నించారు. షిఫ్టు పద్ధతి ప్రవేశపెట్టినా ఫలితాలు సంతృప్తికరంగా ఉండవని భావించడంవలన ఆ పద్ధతి ప్రవేశపెట్టడం జరగలేదని మంత్రి అన్నారు.

—:o:—

ఆహారధాన్యాల అక్రమ నిలవలు

పెద్ద రైతులకు, వర్తకులకు జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక

లూడియానా, మార్చి 12: ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వచేయరాదని పెద్ద రైతులకు, వ్యాపారులకు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ గట్టి హెచ్చరిక చేశారు. ధాన్యాలనిల్వలను వచ్చే రెండు మాసాలలో మార్కెట్‌లోకి విడుదల చేయకపోతే ఆ తర్వాత పశ్చాత్తాప పడవలసి వస్తుందని కూడా ఆయన హెచ్చరించారు.

క్రీడా రంగం

నాల్గవ టెస్టులో భారత్ విజయం

న్యూజిలెండ్ టెస్ట్ సిరీస్‌లో రబ్బర్‌గెలుపు

ఆక్లెండ్, మార్చి 12 :

నాల్గవ క్రికెట్ టెస్టులో భారత్‌జట్టు నేడు న్యూజిలెండ్ జట్టును 272 పరుగులతో ఓడించి 'రబ్బర్'ను కైవసం చేసుకొన్నది.

ఇంతవరకు జరిగిన నాలుగు టెస్ట్‌లలోను మూడింటిని భారత్ గెలుచుకోగా, ఒక టెస్ట్‌లో న్యూజిలాండ్ గెలుపొందింది.

నాల్గవటెస్ట్ స్కోరు వివరాలు : భారత్ మొదటి ఇన్నింగ్సు 252 పరుగులు రెండవ ఇన్నింగ్సు 261 పరుగులు: న్యూజిలెండ్ మొదటి ఇన్నింగ్సు 140 పరుగులు రెండవ ఇన్నింగ్సు 101 పరుగులు.

భారతజట్టు నిన్న ఆట ముగిసే సమయానికి నాలుగు వికెట్లకు 216 పరుగులతీసి నేడు 261 స్కోరుకు చేరుకున్న అనంతరం డిక్లేర్ చేసింది. అప్పటికి మొత్తం అయిదు వికెట్లు పోయాయి.

న్యూజిలెండ్ 101 పరుగులకే ఆలవుట్ కావడానికి ప్రసన్న బవులింగు ముఖ్య కారణం. అతడు 40 పరుగులకు నాలుగు వికెట్లను నష్టపరిచాడు.ఆ తర్వాత బేడి 14 పరుగులకు మూడు వికెట్లను పడగొట్టాడు. మూర్తి 30 పరుగులకు రెండు వికెట్లను చూరగొన్నాడు.

భారత్ రెండవ ఇన్నింగ్స్‌లో మూర్తి ఇంకా ఒక్క పరుగుతీస్తే సెంచరీ సాధించివుండేవాడు. కాని బార్ట్‌లెట్ బవ్‌లింగ్‌లో బర్లెట్ చేతిలో 99 పరుగులకు అవుటయ్యాడు. చందూబోర్డే 65 పరుగులు తీసేసరికి కెప్టెన్ పటవుడీ డిక్లేర్‌చేశారు.

భారత్ యింతవరకు ఆడిన 108 టెస్ట్ పోటీలలో, దేశం వెలుపల ఒక 'సిరీస్'ను గెలుచుకోవడం ఇదే మొదటిసారి.

సింగిల్ వికెట్ క్రికెట్ :

ఎస్. వెంకట్రావు గెలుపు

విజయవాడ, మార్చి 12: విజయవాడలో జరిగిన నెస్పీస్ సింగిల్ వికెట్ క్రికెట్ పోటీలో గెలుపొందినవారికి నిన్న సాయంకాలం దుర్గాభవన్ హాలులో జరిగిన సభలో బహుమతులను యిచ్చారు. ఆంధ్రా క్రికెట్ సంఘం కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రలో కికెటర్ల శిక్షణ నిమిత్తం ఒక పెద్ద ఆటదానితో ఏప్రిల్‌లో శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

శ్రీమతి బి. ఆర్. పటేల్ బహుమతులు పంచిపెట్టారు.

ఎస్. వెంకట్రావుకు వై.పి. శాస్త్రి స్మారక రోలింగ్ షీల్డును బహూకరించారు. కె. వెంకటేశ్వరరావు, ఎం. బోస్‌బాబు, డి. విష్ణురావు, దుర్గాప్రసాద్‌లకు ప్రత్యేకబహుమతులువచ్చాయి.

కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావు నివేదికను సమర్పించారు.

ఆ తర్వాత విజయవాడ క్రికెట్ లీగు సంఘం సమావేశంలో శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు బహుమతులను పంచిపెట్టారు. శ్రీ భోజారావు అధ్యక్షత వహించారు.

సంఘంవారు నిర్వహించిన పోటీలలో ఆంధ్ర లయోలా కళాశాల ఎ. డివిజన్ లీగ్‌ను న్యూయిండియా రిక్రియేషన్ క్లబ్ బి డివిజన్ లీగును గెలుచుకొన్నాయి.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్‌లో చీలిక

రాజ్యసభ, కౌన్సిల్ అభ్యర్థుల ఎన్నికలో

బెంగుళూరు, మార్చి 12:

మైసూరు కాంగ్రెసు సంఘంలో, రాజ్యసభకు అభ్యర్థుల నిర్ణయం సందర్భంలో తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి.

మైసూరునుంచి రాజ్యసభకు ఏడుగురు సభ్యులు, శాసన మండలికి ఇద్దరు సభ్యులు ఎన్నిక కావలసి వున్నారు.

మైసూరు కాంగ్రెసు ఎన్నికల సంఘం సభ్యులు శ్రీ ఎం. వి. కృష్ణప్ప, ఆహార మంత్రి శ్రీ బి. డి. జట్టి, ఎన్నికల సంఘ సభ్యుడు శ్రీ వై. ఎం. చంద్రశేఖరయ్య నేడు ఢిల్లీ వెళ్లారు. రాజ్యసభకు, శాసన మండలికి అభ్యర్థుల నిర్ణయంలో వచ్చిన అభిప్రాయ భేదాలను గురించి వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యులకు వివరించదలుస్తున్నారు. సభ్యుల ఎన్నికపై తమ విభిన్నాభిప్రాయాన్ని శ్రీ కృష్ణప్ప, శ్రీ చంద్రశేఖరయ్యగార్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి సమర్పించారు.

మైసూరు కాంగ్రెస్‌లోని చీలికదార్ల నాయకులలో, గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిత్వాలు కోరని ఒకరిద్దరికి ఇప్పుడు అవకాశ మివ్వాలని, 1950 నుంచి మైసూరు దళిత వర్గాల ప్రతినిధి రాజ్యసభలో లేనందున, వారికి ఇప్పుడు అవకాశ మివ్వాలని, అభ్యర్థుల నిర్ణయంలోసర్వజనామోదకరమైన సూత్రాలు పాటించాలని ఈ ఇరువురు సభ్యులు కోరుతున్నారు.

మొత్తంమీద మైసూరునుంచి రాజ్యసభ, శాసన మండలి సీట్లకు అధికారవర్గం జాబితా, చీలికదార్ల జాబితా ఢిల్లీ వెళ్లాయి. ఇలా రెండు జాబితాలను పంపినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కె. నాగప్ప ఆల్వా వెల్లడించారు.

1967 ఎన్నికలకు పూర్వం ఏర్పడిన మైసూరు కాంగ్రెస్ ఎన్నికల సంఘం అయిదు సీట్లు అధికారవర్గం గెలుచుకుంది. శ్రీ కృష్ణప్ప, శ్రీ చంద్రశేఖరయ్య అప్పుడు శ్రీ నిజలింగప్ప అనుయాయులుగ వున్నారు. అయితే ఇప్పుడు వీరిలో మార్పు వచ్చింది. అధికారవర్గం దోరణిని ప్రతిఘటించడానికి వారిప్పుడు సిద్ధపడుతున్నట్లు తెలుస్తున్నది. 1967 లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక పద్ధతి సంస్థను బలహీన పరచిందని ఇప్పుడు వీరు వాదిస్తున్నారు.

మైసూరు కాంగ్రెస్‌లో ఇప్పుడు వచ్చిన చీలిక శ్రీ నిజలింగప్ప స్థానే ముఖ్యమంత్రిగా మరొకరిని ఎన్నుకొనడంపై తగిన ప్రభావాన్ని కలిగి వుండగలదని రాజకీయ వర్గాలు భావిస్తున్నవి. శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ ముఖ్యమంత్రి కాగలరని భావించారు. కాని ఆహార మంత్రి శ్రీ జట్టి పార్టీ నాయకత్వానికి పోటీ చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. పార్టీలో ఇలా ఏర్పడిన పోటీ పరిస్థితి, ఇప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్‌లో వివాదానికి దారి తీసింది.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి శ్రీ నిజలింగప్ప ఒక తేదీని నిర్ణయించినప్పటికి, ఆయన ఏప్రిల్ లేదా మే నెల ఆరంభంలో పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయగలరని తెలుస్తున్నది.

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎం. వి. రామారావు రాజ్యసభ సభ్యులుగా ఎన్నికకాదలుస్తున్నారని యు. ఎస్. ఐ. వార్త.

—:o:—

మద్రాసు, మార్చి 12 : ఉదకమండలంలోని హిందూస్థాన్ ఫోటో ఫిలిం ఫ్యాక్టరీ ఎక్సరే ఫిలింలను త్వరలోనే ఉత్పత్తి చేయగలదని ఆ సంస్థ మేనేజింగ్—డైరెక్టర్ శ్రీ ఎం. ఎ.ఎస్. రాజన్ నిన్న ఇక్కడ విలేఖరులకు తెలియజేశారు.

మోటారు విక్రయశాల

హైదరాబాదు 'కల్పలత' వారిచే ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12 : హైదరాబాదు నగరంలో మోటారు విక్రయశాల ఒకటి, ఇందుకు సంబంధించిన సూపర్‌బజార్ (కల్పలత) వారి ప్రతిపాదనను, రాష్ట్రప్రభుత్వం ఆమోదించినప్పుడు ఏర్పాటు కాగలదు.

ఈ మోటారు విక్రయశాల నిర్ణీతమైన స్థలాలలో, నిర్ణీతమైన వేళలలో ఆగి, సరుకులను విక్రయిస్తుంది. సరుకులను గృహాలవద్ద బట్వాడాచేసే ఏర్పాటు కూడా యోచనలో వుంది.

ఎన్. జి.వోలకు అప్పులమీద సరుకులు విక్రయించే పథకం ఒకటి సూపర్‌బజార్ అధికారుల యోచనలో వుంది. అయితే ఈ అప్పును జీతాలలో మినహాయించే ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం అంగీకరించవలసి వుంది.

ఒక సంవత్సరంపైగా రాజధానిలో పని చేస్తున్న సూపర్‌బజార్ శాఖలు రెండు, ఒకటి సికిందరాబాద్‌లోను, మరొకటి చార్‌మినార్‌లోను త్వరలోనే ఏర్పాటు కానున్నవి. ఇది జయప్రదంగా నిర్వహించబడుతున్న కారణాన, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, సహకారరంగంలో అదనపు నిధులను, మరికొన్ని సూపర్‌బజార్లు ఏర్పాటుకుగాను ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది.

—:o:—

మద్రాస్ పారిశ్రామిక ప్రదర్శనం ముగింపు

మద్రాసు, మార్చి 11 : మద్రాసులో భారత అంతర్జాతీయ పారిశ్రామిక వాణిజ్య ప్రదర్శనం నేటితో సమాప్తమైంది.మొత్తం 30 లక్షలమంది దీనిని సందర్శించారు. జనవరి 21న ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దీనికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రదర్శనం ఏర్పాటైన "అన్నా నగర్"లో ముగింపులోజు సభకు పరిశ్రమల మంత్రి శ్రీ నడుంచెజియన్ అధ్యక్షతవహిస్తూ, ఈ ప్రదర్శన స్థలాన్ని, ఒక జ్ఞాపకచిహ్నంగా, శాశ్వతంగా యథాతథంగా వుంచగలమని ప్రకటించారు. ప్రదర్శనలోని వివిధశాలల వారు, తమ నిర్మాణాలను యథాతథంగా వదలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ప్రదర్శనల ఏర్పాటుకు ఇది ఉపయోగపడగలదని అన్నారు. మంత్రి శ్రీ కరుణానిధి బహుమతులు పంచిపెట్టారు.

—:o:—

జపాన్‌కు కాకిరాయి ఎగుమతి

విశాఖవద్ద రెండవ రేవు నిర్మాణానికై యోచన

జగల్‌పూర్, మార్చి 12: బైలదిల్ల కాకిరాయి జపాన్‌కు పెద్ద ఎత్తున ఎగుమతి కానున్నందున, కిరాందుల్—విశాఖపట్నం మధ్యగల 448 కిలో మీటర్ల రైల్వే లైనును సర్వే జరుపుతున్న సందర్భములో జపాన్ నిపుణుల బృందం మొన్న జగల్‌పూర్ వచ్చింది.

తొమ్మిదిమంది సభ్యులుగల జపాన్ బృందం, విశాఖపట్నం రేవుకు వెలుపలగాని, లేదా గంగవరం వద్దగాని మరొక రేవును ఏర్పాటు చేసే విషయమైకూడా పరిశీలిస్తుంది.

కిరాందుల్—విశాఖపట్నం లైనుద్వారా కాకిరాయి రవాణా ప్రమాణం పెంచే వీలు కలదో లేదో తాము పరిశీలిస్తున్నామని జపాన్ బృందం ప్రతినిధి శ్రీ కొయ్‌టాయ్‌మా పత్రికలవారితో చెప్పారు.

బైలదిల్ల కాకిరాయిని ప్రస్తుతం ఎగుమతి చేస్తున్న 40 లక్షల టన్నులనుంచి 1972 నాటికి కోటి టన్నులకు పెంచే ప్రతిపాదన కలదని జాతీయ ఖనిజాల అభివృద్ధి సంస్థ వర్గాలవారు తెలియజేశారు.

—:o:—

త్రైరాజ్య 'అణ్వస్త్ర ఛత్రం'

తమకు వ్యతిరేకంగానేనని చైనా గర్జన

టోక్యో, మార్చి 12 : అణ్వస్త్రతంత్రం ద్వారా, అణ్వస్త్రరహిత దేశాలకు రక్షణ ఇస్తామని జెనీవాలో నిరాయుధీకరణ సభలో మూడు అగ్రరాజ్యాలు చేసిన ప్రతిపాదనను చైనా నిన్న ఖండించింది.

ఈ చర్య చైనాకు వ్యతిరేకంగా అమెరికా రష్యాలు ప్రపంచవ్యాప్తంగా కొనసాగిస్తున్న నిస్సహ ప్రతిఘాతుక కుట్రలో తీవ్రమైనదని నవచైనా వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

వంశధార ప్రాజెక్టునిర్మాణానికి ప్రభుత్వ సంసిద్ధత

అభివృద్ధి పన్ను ముందుగా చెల్లించాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 12 వంశధారపథకానికి ప్రణాళికాసంఘం ఆమోదించి, రైతులు కూడా ఐచ్ఛికంగా అభివృద్ధి పన్ను ముందుగా చెల్లించడానికి ఒప్పుకుంటే ప్రాజక్టు నిర్మాణాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీయుతులు టి. సత్యనారాయణ ఎస్. రాములు ఆడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ ప్రణాళికసంఘం మంజూరుచేయడం తడవుగా ఈ పథకాన్ని చేబడతామని ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

ఏజెంట్లు కావలెను

ప్రఖ్యాత'ఎస్‌కార్ట్' ఆల్ వరల్డ్ పార్టబుల్ ట్రాన్సిస్టర్ 35% కమిషన్‌పొందు పద్ధతి మీద అమ్ముటకు ఏజెంట్లు కావలెను. షరతులకు, శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి. Manager, P. O. Box 1115, (APM—55), Delhi-6.

వివాహమునకు-ముందు - వెనుక

బాల్య ప్రాయములో పుత్రత్వం పొందివుంటే దాంపత్యకాలమునసంతోషముపొందుటకుపోయిన శక్తిని తిరిగి పొందుటకు ఎటువంటి కారణం చేత నైనమిరుబలహీనత పొందివుంటేసిగ్గుపడవద్దు. నేడే సెక్సుస్పెషలిస్టు డా. చౌదరిR.M.P గారివిసంప్రదించిపోయినశక్తినిబలపరచుకోండి.

— మా డిస్పెన్సరీలు —

చౌదరి డిస్పెన్సరి,

ఆంధ్రప్రభ ఆఫీసుప్రక్కన, గాంధినగరం, విజయవాడ - 3

కో—ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, 16/112, ట్రంకురోడ్డు,—నెల్లూరు.

అదనంగా, అదనపు ట్రెడ్ మైలేజి నిచ్చేది



Printed and Published for Ngeswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5667, 5226.